నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 39 గురువారం, అక్టోబర్ 08, 2026 , పేజీలు - 12 వెల : 2/-



## తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ
- 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి మిగతా2లో...

## పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- సమన్వయంతో సమర్థవంతంగా చేపట్టాలి
- ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం



**హైదరాబాద్,అక్టోబర్ 7 :** రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగిన మిగతా2లో...

## రెపో రేటు 5.50 శాతానికి పెంపు

● 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ ● ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక ● ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం ● ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!! ● 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు ● ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి ● ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు ● ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్




**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** వడ్డీ రేట్ల పెరుగుదలతో రుణాలు తీసుకున్న వారిపై అదనపు ఆర్థిక భారం పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో కుటుంబ బడ్జెట్లు ఒత్తిడికి గురవుతున్న సమయంలో మిగతా2లో...



## పోరాటం ఆపేది లేదు

- బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..
- మోదీ, అమిత్ షా నిరంకుశత్వం
- ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి
- ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి
- ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం

**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న మిగతా2లో...

## నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

- ● కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
- ● దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- ● విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
- ● 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే మిగతా2లో...

## తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్


2లో

## టెన్షన్.. టెన్షన్

ఢిల్లీలో ఉద్రిక్తంగా మారిన ఇండియా బ్లాక్ మార్చ్

ఎంపీలు, మహిళా కార్యకర్తల అరెస్టు.. పలువురికి గాయాలు



**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు చేపట్టిన మార్చ్ బుధవారం ఉద్రిక్తంగా మారింది. ఢిల్లీలోని జనపథ్ నుంచి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న ఎంపీలు, కార్యకర్తలను అశోక్ రోడ్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రియాంక గాంధీ నేతృత్వంలో పలువురు మహిళా ఎంపీలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. నిరసనకారులను పోలీసులు అదుపులోకి మిగతా2లో...



## ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

- కారణాలు వివరించి నిబంధనల ప్రకారం పిటిషన్ వేయాలని ఏసీబీకి ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ అధికారులకు నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మిగతా2లో...

## యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

- ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,అక్టోబర్ 7 :** తెలంగాణకు ఉన్న అతిపెద్ద బలం యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచ స్థాయి పోటీతత్వమేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రతిభ కారణంగానే హైదరాబాద్ సాంకేతిక, ఆవిష్కరణ, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే ప్రముఖ గమ్యస్థానంగా మిగతా2లో...

# పోరాటం ఆపేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

# పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలిపేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదికగా పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక, అనుదీప్, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, ఎండీ, అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

(మొదటి పేజీ తరువాయి)

ఎదుగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో బుధవారం నాడు జరిగిన డిఇ షా షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో డీఈ షా మూడు దశాబ్దాల ప్రస్థానం నగరంపై, తెలంగాణలోని ప్రతిభావంతులైన మానవ వనరులపై ఆ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఇ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్‌మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్జ్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటితో పాటు సంస్థలోని మొత్తం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ సామర్థ్యాన్ని తొలినాళ్లలోనే గుర్తించిన ప్రపంచస్థాయి ఆర్థిక, సాంకేతిక సంస్థల్లో డిఇ షా ఒకటని శ్రీధర్‌బాబు అన్నారు. 1996లో హైదరాబాద్‌లో తొలి భారత కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. “సుమారు 20 మందితో ప్రారంభమైన డిఇ షా ఇండియా ప్రస్థానం ఇవ్వాళ హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లోని సంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయి” అని మంత్రి తెలిపారు. మూడు దశాబ్దాలుగా డీఈ షా సాధించిన వృద్ధి హైదరాబాద్ ఎదుగుదలతో ముడిపడి ఉందన్నారు. నగరం ఇప్పుడు ప్రపంచస్థాయి సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు కేంద్రంగా మారిందని చెప్పారు. “హైదరాబాద్ గత మూడు దశాబ్దాల్లో ఎంతో మారింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. యువతలోని నైపుణ్యం, ప్రతిభే మన ప్రధాన బలం” అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సంస్థలు కేవలం తమ కార్యకలాపాలను నిర్వహించే ప్రదేశంగా కాకుండా.. కొత్త ఆవిష్కరణలు, అత్యున్నత విలువ కలిగిన కార్యకలాపాలు, భవిష్యత్ సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. “ప్రపంచ సంస్థలు ఇక్కడ విస్తరించాలి. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను సృష్టించాలి. ఇందుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది” అని చెప్పారు. డిఇ షా నియోపొలిస్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయాన్ని మంత్రి స్వాగతించారు. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నమ్మకానికి ఇది మరో నిదర్శనమన్నారు. “నియోపొలిస్‌లో డిఇ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం కేవలం మరో కార్యాలయం కాదు. హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై ఆ సంస్థకు ఉన్న విశ్వాసానికి ఇది బలమైన సంకేతం” అని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో డీఈ షా కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. “ఈ విస్తరణను తెలంగాణ స్వాగతిస్తోంది. రానున్న రోజుల్లో డీఈ షా రాష్ట్రంలో మరింతగా విస్తరిస్తుందని ఆశిస్తున్నాం” అని మంత్రి చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. “డిఇ షా నాయకత్వానికి నేను హామీ ఇస్తున్నాను. మీ వృద్ధి, విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యం, ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇస్తాం” అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ఢిల్లీలో భవనం కూలి విషాదం

### - ముగ్గురు మృతి.. 8 మందికి గాయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 :** దేశ రాజధాని ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం భారీ భవనం కూలిన ఘటన విషాదం నింపింది. బహుళ అంతస్తుల భవనం కుప్పకూలడంతో ముగ్గురు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి ఉన్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సీమాపురిలోని మత్స్య మార్కెట్ సమీపంలో మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, పౌర రక్షణ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ మరికొందరు లోపల చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు కొనసాగించారు. ప్రమాదం కారణంగా సీమాపురి గోల్‌చక్కర్, డీఎల్‌ఎఫ్ భోపురా, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సహాయక, అంబులెన్స్ వాహనాలు వేగంగా ఘటనాస్థలికి చేరుకునేందుకు మార్గాలను ఖాళీగా ఉంచాలని పోలీసులు ప్రజలకు సూచించారు. భవనం కూలడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఘటనలో గాయపడిన వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. శిథిలాల తొలగింపు, గాలింపు చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతులు, క్షతగాత్రుల సంఖ్యపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

(మొదటి పేజీ తరువాయి)

ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేయాలని కోరుతూ ఏసీబీ అధికారులు దాఖలు చేసిన మెమోను కోర్టు బుధవారం వెనక్కి పంపింది. పాస్‌పోర్టులను ఎందుకు జప్తు చేయాల్సి ఉందో స్పష్టమైన కారణాలు వివరించాలని, సంబంధిత నిబంధనల ప్రకారం పిటిషన్ దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఫార్ములా–ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును కోరింది. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్‌తోపాటు ఇతర నిందితులు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నారని, దర్యాప్తుకు కూడా సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఏసీబీ దాఖలు చేసిన మెమోను తిరిగి పంపింది. కాగా, పాస్‌పోర్టు జప్తునకు కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం చేయడం సరికాదని కేటీఆర్ తరఫు న్యాయవాది గతంలో స్పష్టం చేశారు. ఏసీబీ కేవలం పాస్‌పోర్టు సమర్పణకు సంబంధించి కోర్టులో మెమో దాఖలు చేసిందని, పాస్‌పోర్టు జప్తు కాలేదని తెలిపారు.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రుణాలపై వడ్డీ భారం మరింత పెరిగితే మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్నవారికి నెలవారీ ఈఎంఐలు పెరిగే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనుంది. ద్రవ్యోల్బ ణాన్ని అదుపులో ఉంచేందుకు వడ్డీ రేట్లను పెంచితే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే ఖర్చు పెరుగుతుంది. ఇప్పటికే రుణాలు కొనసాగుతున్న వారికి కూడా వడ్డీ రేట్ల మార్పుల ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో కుటుంబ ఆదాయంలో ఎక్కువ భాగం రుణ చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. గృహ రుణాలు తీసుకున్న వారిపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వడ్డీ రేట్లు పెరిగితే బ్యాంకులు ఈఎంఐలను పెంచడం లేదా రుణ కాలపరిమితిని పొడిగించడం వంటి చర్యలు చేపట్టవచ్చు. ఈఎంఐ పెరిగితే నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. కాలపరిమితి పెరిగితే మొత్తం రుణంపై చెల్లించాల్సిన వడ్డీ మరింత పెరిగే అవకాశం ఉంటుంది. వ్యాపార రంగం పైనా అధిక వడ్డీ రేట్ల ప్రభావం పడుతుంది. పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలు పెట్టుబడులు, విస్తరణ కోసం బ్యాంకు రుణాలపై ఆధారపడుతుంటాయి. రుణ వ్యయం పెరిగితే కొత్త పెట్టుబడులపై నిర్ణయాలను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చు. చిన్న, మధ్య తరహా సంస్థలకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే వడ్డీ రేట్లపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. ఆహార ధరలు, ముడిచమురు ధరలు, వర్షపాతం, దేశీయ ఆర్థిక పరిస్థితులతో పాటు అంతర్జాతీయ పరిణామాలను రిజర్వ్ బ్యాంక్ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకోనుంది. వడ్డీ రేట్ల విషయంలో ఆర్‌బీఐ తీసుకునే నిర్ణయం రుణగ్రహీతలు, బ్యాంకులు, వ్యాపార రంగంపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఇప్పటికే రుణాలు ఉన్నవారు తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఖర్చులను నియంత్రించుకోవడంతో పాటు రుణ చెల్లింపులపై ముందస్తు ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. వడ్డీ రేట్ల మార్పులు కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తగా రుణాలు తీసుకునే వారు కూడా ఈఎంఐ, వడ్డీ భారం, రుణ కాలపరిమితిని సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

(మొదటి పేజీ తరువాయి)

నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది” అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన ‘కర్మణ్యే వాధికారస్తే’ మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. “దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను” అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, “నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను” అన్నారు.

# టెన్షన్.. టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకునే క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పలువురు ఎంపీలు, కార్యకర్తలను అరెస్టు చేసి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనల్లో పలువురికి గాయాలు కాగా, కొందరి దుస్తులు చిరిగిపోయాయి. అరెస్టయిన ఎంపీలు పోలీస్‌స్టేషన్లలోనూ తమ నిరసన కొనసాగించారు. బారాఖంబా పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ నేతలు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. సుమారు రెండు గంటల అనంతరం రాహుల్‌గాంధీతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలను పోలీసులు విడుదల చేశారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీలోని కీలక ప్రాంతాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. జంతర్‌మంతర్ పరిసరాల్లో ఆంక్షలు విధించడంతో పాటు పలు ప్రధాన మార్గాలను మూసివేశారు. దీంతో నగరంలో ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. ఢిల్లీ పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్, ఆర్‌ఎఎఫ్, బీఎస్‌ఎఫ్, సీఐఎస్‌ఎఫ్, ఐటీబీపీ బలగాలను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను ప్రతిపక్ష నేతలు పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళన కొనసాగుతుందని కాంగ్రెస్, ఇతర ఇండియా బ్లాక్ నేతలు స్పష్టం చేశారు.

# తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

### - రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలోని 325 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో కరువు పరిస్థితులపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ విశ్లేషకులు దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట విరామం ప్రకటించాల్సిన స్థాయిలో కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తక్కువ వర్షపాతం కారణంగా వరి సాగు తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి లభ్యతపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో వర్షాభావ పరిస్థితులపై సమగ్ర సర్వే చేపట్టాలని కోరారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రుతుపవనాల కాలం ముగిసినా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు. బోరుబావులు, రిజర్వాయర్లలో నీటిమట్టాలు తగ్గిపోతున్నాయని, రబీలో పరిస్థితులు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణమే కరువు సర్వే నిర్వహించి మిగిలిన పంటలను కాపాడేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కరువు నష్టపరిహారంగా వరికి ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# వన్ టౌన్ సిఐ కరుణాకర్ సేవలు అమోఘం

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం**:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం వన్ టౌన్ సిఐ గా కరుణాకర్ విధి నిర్వహణలో అంకిత భావం తో పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడుతూ ఈ ప్రాంత వాసులకు అమోఘమైన సేవలు అందించి సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు..కరుణాకర్ ఇక్కడి నుంచి బదిలీ పై వెళుతున్న సందర్భంగా బుధవారం ఆయన్ని స్థానిక పోలీసు స్టేషన్ లో శాలువా తో సన్మానించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అద్భుతమైన పని తీరుతో అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకున్న ఏకైక అధికారి కరుణాకర్ అని ప్రశంసించారు...ముఖ్యంగా ఎన్నికలు,పండుగల ఉత్సవాల సమయంలో సంయమనం పాటిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు కూడా పొందారని గుర్తు చేశారు....ఉద్యోగ రీత్యా కరుణాకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,బంటు నరేందర్,వంశీ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్య కార్మికులకు అన్యాయం చేయొద్దు

**1,800 మంది కార్మికులకు అన్‌ఫిట్ కోసం ఎదురుచూపులు.**
**రీ-మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.**



సింగరేణి సంస్థలో నిర్వహిస్తున్న కార్పొరేట్ మెడికల్ బోర్డు విధానాన్ని యాజమాన్యం పునఃసమీక్షించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో విధులు నిర్వహించలేని కార్మికులకు వైద్యపరమైన న్యాయం చేయాలని బుధవారం ఒక ప్రకటనలో ఆయన కోరారు.అన్‌ఫిట్ నిర్ధారణ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన కార్మికులకు నిబంధనల ప్రకారం న్యాయం చేయాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.సింగరేణిలో ఇటీవల నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డుల్లో అన్‌ఫిట్‌గా నిర్ధారణ అవుతున్న కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గత మెడికల్ బోర్డుల్లో వరుసగా సుమారు 4 శాతం, 14 శాతం, 10 శాతం మాత్రమే కార్మికులు అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన పరిస్థితిపై యాజమాన్యం సమగ్ర సమీక్ష నిర్వహించాలని కోరారు.గుండె సంబంధిత సమస్యలతో స్టెంట్లు వేయించుకున్న కార్మికులు, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారు, శారీరకంగా కఠినమైన విధులు నిర్వహించలేని పరిస్థితిలో ఉన్న కార్మికులు సైతం అన్‌ఫిట్‌గా నిర్ధారణ కాకపోవడం విచారకరమన్నారు.కార్మికుల వాస్తవ ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే నాలుగుసార్లు మెడికల్ బోర్డులు నిర్వహించిన నేపథ్యంలో, తీవ్ర అనారోగ్య సమస్యలతో విధులు నిర్వహించలేని కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేకంగా రీ-మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యపరంగా అర్హులైన వారిని నిబంధనల ప్రకారం అన్‌ఫిట్‌గా నిర్ధారించాలని కోరారు.మెడికల్ బోర్డు నిర్ణయాలు కేవలం హైదరాబాద్ నుంచి వచ్చే వైద్యుల అభిప్రాయాలకే పరిమితం కాకూడదని కొరిమి రాజ్ కుమార్ సూచించారు. కార్మికుల వాస్తవ ఆరోగ్య పరిస్థితి, వారు నిర్వహిస్తున్న విధుల స్వభావం, శారీరక సామర్థ్యం, వైద్య నివేదికలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను సమగ్రంగా పరిశీలించాలన్నారు.మెడికల్ బోర్డుల నిర్వహణలో ఏకరీతి విధానం, పారదర్శకత, వైద్యపరమైన న్యాయం ఉండాలని స్పష్టం చేశారు.ప్రస్తుతం సుమారు 1,800 మంది కార్మికులు అన్‌ఫిట్ కోసం ఎదురుచూస్తున్నారని ఏఐటీయూసీ పేర్కొంది. వీరిలో అనేక మంది అనారోగ్య కారణాలతో సాధారణ విధులు నిర్వహించలేక, కుటుంబాలను పోషించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపింది. గతంలో అమలు చేసిన మెడికల్ బోర్డు విధానాలను పునఃపరిశీలించి, అర్హులైన ప్రతి కార్మికుడికి నిబంధనల ప్రకారం అన్‌ఫిట్ సర్టిఫికేషన్ లభించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కొరిమి రాజ్ కుమార్ కోరారు.

# సింగరేణి వార్షిక ఉత్పత్తి ప్రణాళిక పై సమీక్ష సమావేశం

**హాజరైన ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు.**



**చర్చ,గోదావరిఖని**:సింగరేణి సంస్థ ఆర్జీవన్ ఏరియాలో 2027-28 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత వార్షిక ప్రణాళిక లక్ష్యాల రూపకల్పన కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు బుధవారం ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ జనరల్ మేనేజర్లు జి. దేవందర్, జియం (CPP), పి. ఎలిషా, జియం (OCPs) కార్పోరేట్ కొత్తగూడెం, కే.యాదయ్య జియం (UG Mines) వి నరసింహారావు జియం యం. (I&PM) మరియు అసోసియేట్ అధికారులు వీరు వివిధ సింగరేణి ఏరియాల్లో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల ఉత్పత్తి, ఉత్పాదకత, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, నిర్దేశిత లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వార్షిక ప్రణాళిక మరియు టార్గెట్ కమిటీ కన్వీనర్ జీఎం (సీపీపీడీపీపీ) జి దేవెందర్ గ మాట్లాడుతూ ఆర్జీ వన్ ఏరియాలో 2027-28 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళిక, ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత పెంపు, మ్యాన్ పవర్ మరియు మెషినరీ వినియోగం, భవిష్యత్ కార్యాచరణ, ఓపెన్ కాస్ట్ మరియు అండర్ గ్రౌండ్ గనుల పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనకు అవసరమైన కార్యాచరణపై దృష్టి సారించాలని తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం రీజియన్ జియం క్వాలిటి వెంకటరమణ, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కాశి విశ్వేశ్వర్ రావు ఎజియం ఐఇడి అంజనేయులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఏజెంట్లు ఎల్. రమేష్, నెహ్రూ, అన్ని గనుల మేనేజర్లు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ లోన్ మోసం కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

**కస్టమర్లకు తెలియకుండా ఇతరుల పేర్లపై రుణాలు.**
**రూ.4 కోట్ల మేర గోల్డ్ లోన్ లావాదేవీలు జరిగినట్లు వెల్లడి.**
**బ్యాంకు, ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన పత్రాలు స్వాధీనం.**

**చర్చ :- అశ్వారావుపేట.**బంగారు ఆభరణాలను తక్కువ వడ్డీకి ఎక్కువ మొత్తంలో గోల్డ్ లోన్ ఇప్పిస్తానని నమ్మించి, కస్టమర్లకు తెలియకుండా వారి బంగారాన్ని ఇతరుల పేర్లపై తాకట్టు పెట్టి భారీగా రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అశ్వారావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో అశ్వారావుపేటకు చెందిన లింగిశెట్టి నాగ సుబ్రమణ్యం అలియాస్ సుబ్బు (33) ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు గతంలో శ్రీరామ్ ఫైనాన్స్‌లో పనిచేశాడు. ప్రస్తుతం అశ్వారావుపేట జూదీ బ్యాంకులో లికస్టమర్ రిలేషన్‌షిప్ ఆఫీసర్ (CRO) గా పనిచేస్తున్నాడు. బ్యాంకింగ్, గోల్డ్ లోన్ వ్యవహారాలపై తనకున్న అనుభవం పరిచయాలు, కస్టమర్లతో ఏర్పడిన నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని పలువురి నుంచి బంగారు ఆభరణాలను సేకరించినట్లు పోలీసులు గుర్తించారు.

కస్టమర్లకు తక్కువ వడ్డీతో ఎక్కువ మొత్తంలో రుణం ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుండి బంగారు ఆభరణాలను తీసుకున్న అనంతరం, వారి అనుమతి లేకుండా ఇతర వ్యక్తుల పేర్లపై వేరే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఇలా కస్టమర్లకు తెలియకుండానే గోల్డ్ లోన్లు పొందుతూ ఆర్థిక మోసాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు.




రూ.4 కోట్ల మేర లావాదేవీలు

ఇప్పటివరకు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. వివిధ వ్యక్తుల నుంచి సేకరించిన బంగారు ఆభరణాలను ఇతరుల పేర్లపై తాకట్టు పెట్టి సుమారు రూ.4 కోట్ల మేర గోల్డ్ లోన్ లావాదేవీలు నిర్వహించినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ లావాదేవీలకు సంబంధించి మరిన్ని వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.నిందితుడు ఎంతమంది కస్టమర్ల నుంచి బంగారు ఆభరణాలు సేకరించాడు, వాటిని ఎవరెవరి పేర్లపై తాకట్టు పెట్టాడు, ఎంత మొత్తంలో రుణాలు పొందాడు, ఆ రుణాల ద్వారా వచ్చిన నగదు ఎక్కడికి మళ్లించాడనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. బాధితుల సంఖ్య, నష్టపోయిన బంగారం విలువపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

కీలక పత్రాలు, ఆధారాలు స్వాధీనం

నిందితుడి వద్ద నుంచి ఈ కేసుకు సంబంధించి పలు కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో జూదీ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్‌కు సంబంధించిన రెండు ఐడెంటిటీ కార్డులు, రెండు డైరీలు, నాలుగు ఫైల్ ఫోల్డర్లు, రెండు క్లాత్ రిజిస్టర్లు ఉన్నాయి. అదేవిధంగా గోల్డ్ లోన్ లెక్కలకు సంబంధించిన రికార్డులు, కొన్ని రశీదులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న డైరీలు, రిజిస్టర్లు, ఫైళ్లలో ఉన్న వివరాలను పరిశీలిస్తూ గోల్డ్ లోన్ లావాదేవీలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పోలీసులు సేకరిస్తున్నారు. ఈ రికార్డుల ఆధారంగా మరికొందరి ప్రమేయం ఉందా అనే కోణంలోనూ విచారణ చేపడుతున్నారు.

ఆస్తులు, నగదుపైనా ఆరా

కస్టమర్లను మోసం చేసి సంపాదించిన నగదు, ఆస్తులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై కూడా పోలీసులు సమగ్ర విచారణ కొనసాగిస్తున్నారు. నిందితుడి బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, గోల్డ్ లోన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించే దిశగా దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం.

ఈ వ్యవహారంలో ఇంకా ఎంతమంది బాధితులు ఉన్నారు, ఎన్ని బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టబడ్డాయి, మొత్తం ఎంత మొత్తంలో రుణాలు పొందారు అనే అంశాలను పోలీసులు లెక్కిస్తున్నారు. అలాగే ఈ వ్యవహారంలో నిందితుడికి సహకరించిన వారు ఎవరైనా ఉన్నారా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

మరింత మందికి సంబంధం ఉందా?

కేసు దర్యాప్తులో భాగంగా వెలుగులోకి వచ్చే ఆధారాల ఆధారంగా మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. గోల్డ్ లోన్ పేరుతో మోసానికి గురైన బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించి తమ వద్ద ఉన్న రుణ పత్రాలు,రశీదులు, బంగారు ఆభరణాలకు సంబంధించిన వివరాలను అందించాలని సూచించినట్లు తెలిపారు.

ప్రస్తుతం అరెస్ట్ చేసిన నిందితుడిని విచారిస్తూ గోల్డ్ లోన్ లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. కేసులో మరింత మంది బాధితులు, గోల్డ్ లోన్ లావాదేవీలు, సంబంధిత వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# అశ్వారావుపేటలో నూతన సెటిల్ కోర్టు ప్రారంభం

**యువత క్రీడల వైపు దృష్టి సారించాలి: ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, మట్టా రాగమయి.**

**చర్చ :- అశ్వారావుపేట** అశ్వారావుపేట పట్టణంలో క్రీడా ప్రియులకు మరో క్రీడా వేదిక అందుబాటులోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాల చెరువు రోడ్డులో డాక్టర్ బాబురావు సమకూర్చిన స్థలంలో నూతనంగా నిర్మించిన సెటిల్ కోర్టును అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి బుధవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు నిర్వాహకులను అభినందించారు.నూతనంగా నిర్మించిన సెటిల్ కోర్టు స్థానిక యువత, క్రీడాభిమానులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

పట్టణంలో క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ..

ప్రస్తుత పరిస్థితుల్లో యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి స్థానికంగా క్రీడా వేదికలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక వసతులను పెంచితే స్థానికంగా ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యువత సమగ్రంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.

క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత







అశ్వారావుపేట నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.యువతకు అవసరమైన క్రీడా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వివిధ క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. స్థానిక స్థాయిలోనే క్రీడాకారులు తమ ప్రతిభను సాధన చేసుకునేలా అవసరమైన వేదికలు ఏర్పడటం అభినందనీయమన్నారు.

క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టు స్ఫూర్తి వంటి మంచి లక్షణాలు పెంపొందుతాయని ఎమ్మెల్యేలు తెలిపారు. క్రీడా రంగంలో రాణించే యువతకు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అందువల్ల యువత క్రీడలను కేవలం వినోదంగా కాకుండా తమ భవిష్యత్తుకు ఉపయోగపడే రంగంగా భావించి నిరంతరం సాధన చేయాలని సూచించారు.

డాక్టర్ బాబురావుకు అభినందనలు

సెట్టిల్ కోర్టు నిర్మాణానికి స్థలం సమకూర్చిన డాక్టర్ బాబురావును ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక యువత, క్రీడాభిమానుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగతంగా ముందుకు వచ్చి క్రీడా వేదిక ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కోర్టును స్థానిక క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకోవాలని కోరారు.

నూతన సెటిల్ కోర్టు ప్రారంభంతో స్థానిక యువతలో ఉత్సాహం నెలకొంది. భవిష్యత్తులో ఇక్కడ క్రీడా పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు స్థానికంగా అందరూ ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, డాక్టర్ బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ తోటల్లో నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ

**మొవ్వ భాగం వాలుతున్న సమస్యపై ఉద్యాన శాస్త్రవేత్తల పరిశీలన.**
**ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్‌పామ్ రైతులు తోటల్లో నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. మజ్జిగ శ్రీనివాస్ సూచించారు.**

**చర్చ:- అశ్వారావుపేట.**దమ్మపేట గ్రామానికి చెందిన రైతు పెరుమాల కృష్ణమూర్తి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను ఉద్యాన పరిశోధన స్థానం, అశ్వారావుపేట శాస్త్రవేత్తలు, TG OILFED సిబ్బంది బుధవారం సందర్శించి పరిశీలించారు.

తోట పరిశీలనలో కొన్ని ఆయిల్‌పామ్ మొక్కల మొవ్వ భాగం ఒక వైపుకు వాలుతున్నట్లు గుర్తించారు.

ఈ సమస్యకు గల కారణాలను తెలుసుకునేందుకు తోటలోని డ్రిప్ వ్యవస్థ పనితీరు, నీటి సరఫరా విధానం, నేలలో తేమ పరిస్థితులు, గతంలో వినియోగించిన ఎరువుల మోతాదు, చీడపీడల యాజమాన్య పద్ధతులు తదితర అంశాలను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పరిశీలించారు. రైతు నుంచి తోట యాజమాన్యానికి సంబంధించిన వివరాలను సేకరించారు.

ఈ సందర్భంగా డా. మజ్జిగ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావిత పొడి వాతావరణం, అధిక ఉష్ణోగ్రతలు, గాలిలో తక్కువ తేమ వంటి పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నీటి ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.

మొక్కల నుంచి నీటి నష్టం అధికంగా ఉండి, అందుకు అనుగుణంగా వేర్లకు నీరు అందని పరిస్థితుల్లో మొక్కల్లో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో మొక్కల పెరుగుదల దెబ్బతినడంతో పాటు కొన్ని మొక్కల్లో మొవ్వ భాగం బలహీనపడి ఒక వైపుకు వాలే అవకాశం ఉంటుందని వివరించారు.

ఈ సమస్యపై భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలతో కూడా సంప్రదించి చర్చించినట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగిన నీటి, పోషక యాజమాన్య పద్ధతులను సకాలంలో చేపట్టడం ద్వారా సమస్య తీవ్రతను తగ్గించవచ్చని సూచించారు.



డ్రిప్ ద్వారా నీరు అందించే సమయంలో ప్రతి మొక్క చుట్టూ నాలుగు వైపులా వేర్ల పరిధిలో నేల సమానంగా తడుస్తుందా లేదా రైతులు పరిశీలించాలని సూచించారు. అన్ని డ్రిప్పర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా, సమానంగా నీటిని విడుదల చేస్తున్నాయా అనే విషయాలను తరచూ తనిఖీ చేయాలన్నారు. ఒక వైపు మాత్రమే నీరు అందించి మరో వైపు నేల పొడిగా ఉండకుండా మొక్క చుట్టూ సమానమైన తేమ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మూడు సంవత్సరాలు నిండిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితుల్లో డ్రిప్ ఫర్టిగేషన్ ద్వారా ఎకరానికి నెలకు 5 కిలోల యూరియా, 3 కిలోల డీఏపీ, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అందించాలని సూచించారు.

వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన అనంతరం ఆయిల్‌పామ్‌కు సిఫారసు చేసిన సాధారణ ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు.

మొక్క మొవ్వ భాగం ఒక వైపుకు వాలుతున్నట్లు ప్రారంభ దశలోనే గుర్తిస్తే వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొవ్వ ఏ వైపుకు వాలుతున్నదో ఆ వైపున అధిక భారం కలిగిస్తున్న ఆకులను అవసరమైన మేరకు తొలగించి భారాన్ని తగ్గించాలని తెలిపారు.

అదే సమయంలో ఆయా మొక్కలకు నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తెలంగాణలో ఆయిల్‌పామ్



సాగు చేస్తున్న రైతులు తమ తోటలను క్రమం తప్పకుండా పరిశీలించాలని డా. శ్రీనివాస్ సూచించారు. మొవ్వ భాగం వాలడం, ఆకులు వాడిపోవడం లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత ఉద్యాన శాఖ అధికారులు, TG OILFED సిబ్బంది లేదా ఉద్యాన శాస్త్రవేత్తలను సంప్రదించి సలహాలు తీసుకోవాలని కోరారు.

ఈ క్షేత్ర సందర్శనలో డా. మజ్జిగ శ్రీనివాస్, రీసెర్చ్ అసోసియేట్ సాయి గణేష్, ఉద్యాన పరిశోధన స్థానం సిబ్బంది, TG OILFED సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**






**చర్చ,గోదావరిఖని:**రామగుండం ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు సులభతరం చేసేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రామగుండం ఐసీడీఎస్ కార్యాలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిబిరం మొదటి రోజు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. 5 సంవత్సరాల లోపు చిన్నారుల ఆధార్ నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం ఈ రోజు కొనసాగుతుందని తెలిపారు. రామగుండం పరిధిలోని అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఇతర అవసరాలకు ఆధార్ సంబంధిత సేవలు అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎంపీఎఫ్ ఆఫీస్ ముందు ఏఐటీయుసి దర్నా

**సింగరేణి కార్మికుల సీఎంపీఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్.**







**చర్చ, గోదావరిఖని:** సింగరేణిలో కార్మికుల సీఎంపీఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ ఆఫీస్ ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో శాశ్వత కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు మరియు రిటైర్డ్ కార్మికులకు సిఎంపిఎఫ్ కు చెందిన పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత కొన్ని నెలలుగా అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత కార్మికులు, ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా (2024-25 ఒ 2025-26) రెగ్యులర్ గా ఇవ్వాల్సిన సీఎంపీఎఫ్ స్లిప్పులు ఇవ్వడం లేదని ఆరోపించారు. స్లిప్పులు ఇవ్వకపోవడం వల్ల తమ సీఎంపీఎఫ్ నిల్వలు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే స్లిప్పులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా శాశ్వత కార్మికులు, ఉద్యోగులు వివిధ అవసరాల కోసం పలు రకాల లోన్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నా, గత కొన్ని నెలలుగా పరిష్కారం కాకపోవడంతో డబ్బులు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన కార్మికులకు గత కొన్ని నెలలుగా పెన్షన్ మంజూరు కాకపోవడంతో వారు అవస్థలు పడుతున్నారని, పెన్షన్ దారులు వివిధ కారణాల వల్ల మరణిస్తే, అర్హులైన వారి కుటుంబ సభ్యులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడిచినా మంజూరు కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే స్పందించి రిటైర్డ్ కార్మికులకు మరియు మరణించిన వారి కుటుంబ సభ్యులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఎంపీఎఫ్ వారు ఏర్పాటు చేసిన సీ-కేర్ యాప్ సరిగా పని చేయడం లేదని, అప్ డేట్స్ కాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది కార్మికులకు దాన్ని చూసే విధానం సరిగా తెలియక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా రిటైర్డ్ కార్మికులకు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు ఇవ్వకపోవడం వల్ల వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ఆర్.పి.పి.ఓ కాపీలు లేకపోవడం వల్ల పెన్షన్ మంజూరులో ఆలస్యం జరిగి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా కమిషనర్ మరియు సీఎంపీఎఫ్ అధికారులు స్పందించి కార్మికుల సీఎంపీఎఫ్ సమస్యలను పెండింగ్ లో పెట్టకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శులు కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శులు బాజిసైద, తిరుపతి, కొట్టే కిషన్ రావు, అక్బర్ అలీ, రంగు శ్రీను, గందం సాంబశివరావు, ఎం.ఆర్.సి. రెడ్డి, బుర్ర తిరుపతి, ఎం.ఎ.గౌస్ తో పాటు శ్రీరాంపూర్, గోలేటి, రామగుండం రీజియన్ కు చెందిన ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు మరియు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు పై మంత్రి పొన్నం నిరసన




**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓటరు సవరణ ప్రక్రియను పేరుతో ఎన్నికలను అపహాస్యం చేశారని సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ బీజేపీ ఏజెంట్ లాగ వ్యవహరిస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని నిరసన జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన తెలుపుతున్న లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి సభ్యుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అని విమర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నిరసనలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచ్ లు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఐటీడీఏ నిధులతో ఏరియా ఆసుపత్రికి రూ.5 లక్షల విలువైన వైద్య పరికరాలు

**చర్చ :- అశ్వరావుపేట.**అశ్వరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఐటీడీఏ నిధులతో రూ.5 లక్షల విలువైన వైద్య పరికరాలను అందజేశారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆసుపత్రికి అవసరమైన పరికరాలను సమకూర్చినట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు. బుధవారం అశ్వరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ వార్డును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధారుక్మిణికి డెంటల్ చైర్లు, మంచాలు, ఆక్సిజన్ సిలిండర్లు, పేషెంట్ డివైడర్లు తదితర వైద్య సామగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అశ్వరావుపేట ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుబాటులోకి వచ్చిన



వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు.

ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు



స్థానికంగా అందుబాటులో ఉండి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ సైదులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆర్ఎంఓ మౌనిక, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, వామపక్షాల ఆద్వర్యంలో బారీ నిరసన ర్యాలీ..

**ఎలక్షన్ కమీషన్ దిష్టి బొమ్మ దగ్ధం..**

**చర్చ,గోదావరిఖని:**ఓటు హక్కు పరిరక్షణ ,సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కాంగ్రెస్ ,వామపక్షాల ఆద్వర్యంలో స్థానిక చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు, తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు




హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికల



వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం,జవాబుదారీతనం ఉండాలని,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం, .అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలా సిపిఐ, సిపిఎం,కాంగ్రెస్ నాయకులు పాల్గొని మద్దతు పలికారు.

# మరణంతో జీవితం ముగిసిపోదు..

**అవయవదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి.**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్**

**చర్చ,గోదావరిఖని:**"మరణంతో జీవితం ముగిసిపోకూడదని .. మన అవయవాలు మరో దేహంలో జీవిస్తూ ఇంకొకరికి కొత్త జీవితాన్ని అందించాలని ఇంతకంటే గొప్ప మానవ సేవ మరొకటి లేదని ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవదానానికి ముందుకు రావాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ పిలుపునిచ్చారు.

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని విద్యానగర్‌కు చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఈదునూరి పోశం గత ఏడాది అక్టోబరు 7న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్మారకార్థం బుధవారం కుటుంబ సభ్యులు తమ నివాసంలో త్రీడీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. అనంతరం నేత్ర, అవయవదాన అంగీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ పోశం త్రీడీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఐదుగురి అంగీకారం

ఈ సందర్భంగా పోశం కుటుంబ సభ్యులు హరికృష్ణ, సుధారాణి, హరిణి, సాత్విక్, రాధాకృష్ణ తమ మరణానంతరం నేత్ర, అవయవాలను దానం చేస్తామని ప్రకటించారు. వారికి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ చేతుల మీదుగా అభినందన పత్రాలను సదాశయ ఫౌండేషన్ జాతీయ



ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు అందజేశారు.

తెలంగాణలోనూ గౌరవించాలి

సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు మాట్లాడుతూ.. తమిళనాడులో అవయవదానం చేసిన కుటుంబాలను ప్రభుత్వం గౌరవంగా సత్కరిస్తోందన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలకు దానం చేస్తే, అతని పార్థివ దేహంపై జాతీయ జెండాను కప్పి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడంతోపాటు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అమలు చేయడానికి నిర్ణయం తీసుకుందని, తెలంగాణలోనూ ఇదే తరహాలో అవయవదాత కుటుంబాలను గౌరవించాలని కోరారు. అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక లేఖ రాస్తా

అవయవదాత కుటుంబాలను గౌరవించే విధంగా తెలంగాణ ప్రభుత్వానికి సూచిస్తూ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా ప్రత్యేక లేఖ



రాస్తానని వడ్డేపల్లి రామచందర్ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి సదాశయ ఫౌండేషన్ ముందుగా తనకు లేఖ సమర్పించాలని సూచించారు. తండ్రి స్మారకార్థం కుటుంబ సభ్యులు నేత్ర, అవయవదానానికి అంగీకారం ప్రకటించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అభినందించారు. అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తాళ్లపల్లి యుగంధర్, మీర్జా ఫజల్ బేగ్ తోపాటు కుటుంబ సభ్యులు పోషమమ్మ, రాధాకృష్ణ, శంకరయ్య, రామకృష్ణా, హరికృష్ణ, గోపికృష్ణ, అరుణాదేవి, సుధాదేవి, హరిణి, సాత్విక్, హారతి, ఈదునూరి శంకర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

**చర్చ:- హుస్నాబాద్:**కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత కోసం నిరంతర పోరాటం.ఈనెల 9న జరిగే ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎంప్లాయిస్ యూనియన్, టిఎంయు, ఎన్ ఎం యు నాయకులు ఆర్టీసీ కార్మికులను అభ్యర్థించారు.బుధవారం హుస్నాబాద్ డిపో ఎదుట వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన, ఆర్టిసి సంస్థ పరిరక్షణ, కార్మికుల పెండింగ్ బకాయిల సాధన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను సాధించేందుకు కూటమి అభ్యర్థులు కృషి చేస్తారని అందుకు ఈనెల 9న జరిగే ఎన్నికల్లో ప్రతి కార్మికుడు బస్సు గుర్తుపై నిచ్చెన గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో పేరుకుపోయిన బకాయిలు మరియు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని అదేవిధంగా ఆర్టీసీ మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని,కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.గుర్తింపు సంఘం ఎన్నికలు కేవలం ఆర్టీసీ కార్మికులకే తప్ప ఇది రాజకీయాలకు అతీతంగా జరుగుతున్నాయని కాబట్టి అందరూ ఐక్య కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ఈ మూడు కూటముల అభ్యర్థులను బలపరుస్తూ బస్సు, నిచ్చెన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఐక్య కూటమి అభ్యర్థులు ఆర్టీసీ కార్మికులను అభ్యర్థించారు.



# మల్లేశంపల్లి అభివృద్ధికి ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ.

- డ్రైనేజీలు, సీసీ రోడ్లకు రూ.10 లక్షలు.. రీడింగ్ రూమ్, పంచాయతీకి మరో రూ.10 లక్షలు.
- బోరు మంజూరు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం.. మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ కృతజ్ఞతలు.



**దౌల్తాబాద్ అక్టోబర్ 7** దౌల్తాబాద్ మండలంలోని మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ చూపుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపడుతున్నందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. మల్లేశంపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు దార సత్యనారాయణ తెలిపారు. దీంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా రీడింగ్ రూమ్ ఏర్పాటుకు, గ్రామపంచాయతీకి మరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అలాగే గ్రామంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు వేయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ రఘునందన్‌రావు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేయాలని ఎంపీని కోరుతున్నట్లు దార సత్యనారాయణ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయరపు శివ:



**చిట్యాల అక్టోబర్ 7 :** చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల పట్టణానికి చెందిన జయారపు శివ ఎన్నికైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా జయరపు శివ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలేష్ నేత,నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు మరియు చిట్యాల మండల అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు...

# నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్

## దొరికిన ఫోన్ చేర్యాల పోలీసులకు అందజేత

**చేర్యాల అక్టోబర్ 7 :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఓ గుర్తు తెలియని మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. అట్టి మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను చేర్యాల పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం




**తుర్కపల్లి , అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిఫ్టింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిఫ్టింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన ర్యాలీ

- సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్,ఇండియా కూటమి పార్టీల ఆందోళన
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు





**రామగుండం (ప్రతినిధి )అక్టోబర్ 7:-** ఓటు హక్కు పరిరక్షణ కోసం, సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమిలోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు,తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని,అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం,అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. అలాగే సర్ ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు, అభ్యంతరాలు మరియు ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు, ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ,ఐఎన్టియుసి మరియు గంగ పుత్ర, ముదిరాజ్,యాదవ్,విశ్వ బ్రాహ్మణ,నాయి బ్రాహ్మణ, మాల,మాదిగ,మైనారిటీ, గౌడ,మిగతా కుల సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు



**చర్చ: హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సామూహికంగా బతుకమ్మ ఆడారు. అనంతరం అందంగా బతుకమ్మలు తీర్చిదిద్దిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఐలేని అనితతో పాటు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# పండ్లతోటలు, కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం



**చర్చ:- సిద్దిపేట:** రైతుల మేలు కోసం పండ్లతోటలు, కూరగాయల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఏ. కోదండరామిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘం భవనంలో వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా–2026ను ఆయన ప్రారంభించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు, విత్తన సంస్థలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడితో రైతులకు మేలు జరుగుతుందని, అధిక ఆదాయం కోసం పండ్లతోటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలన్నారు. రైతులు పండించిన పంటలను నేరుగా విక్రయించుకునేలా ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ఈసారి యాసంగిలో వరి సాగు చేయకుండా మక్కలు, జొన్నలు, శనగలు, కంది, సన్‌ఫ్లవర్, ఆయిల్‌పామ్, ఆముదాలు, జనుము వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడితో భూమి ఆరోగ్యం, దిగుబడి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతులను సన్మానించారు.

# రైతు కన్నీళ్లకు కరెంట్ కోతలే కారణమా?

- త్రీ ఫేస్ కోతలతో ఎండుతున్న పంటలు.. పెట్టుబడి కళ్లముందే బూడిద
- ఐదెకరాల కౌలు పొలంలో రైతు దుబాషి భాస్కర్ ఆవేదన
- నీరు కోసం ఎదురుచూపులు.. పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు

**దౌల్తాబాద్ అక్టోబర్ 7**





ఆరుగాలం కష్టపడితేనే అన్నం పండుతుంది. చెమట చిందిస్తేనే పంట చేతికొస్తుంది. కానీ పంటకు కీలక సమయంలో నీరందకపోతే ఆ కష్టం అంతా వృథానే! ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు దౌల్తాబాద్ చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దుబాషి భాస్కర్. ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న ఆయనకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెద్ద సమస్యగా మారాయి. సమయానికి నీరందక పొలంలో పంట నెర్రెలు బారుతోంది. చేతికొచ్చే దశలో ఉన్న పంట కళ్లముందే వాడిపోతుంటే.. రైతు మాత్రం నిస్సహాయంగా చూస్తుండాల్సిన పరిస్థితి నెలకొంది.

**కరెంట్ కోసం కళ్లప్పగించి..**

చందాయిపేట, చెట్ల నర్సంపల్లి గ్రామాల శివారులోని వ్యవసాయ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా కీలకం. బోరు మోటార్లపైనే ఆధారపడి పంటలకు నీరందిస్తున్నారు. త్రీ ఫేస్ సరఫరా అందుబాటులో ఉన్నప్పుడే మోటార్లు నడిపి పొలాలకు నీరు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. కరెంట్ వస్తుందేమోనని మోటారు వద్ద ఎదురుచూడటం. వచ్చిన వెంటనే పొలానికి పరుగులు తీయడం. మళ్లీ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. ఈ ఎదురుచూపుల మధ్య పంట మాత్రం నీటి కోసం విలవిల్లాడుతోంది.

**నెర్రెలు బారిన చేను..**

ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకున్న భాస్కర్ పంట సాగు కోసం ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు కౌలు భారం కూడా ఉంది. పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నాడు. సమయానికి నీరు అందక పొలంలో నేల నెర్రెలు బారుతోంది. పంటకు నీటి అవసరం ఉన్న సమయంలోనే విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంట వాడిపోతోందని రైతు వాపోతున్నాడు. పంటను కాపాడుకునేందుకు ఇంతకాలం కష్టపడ్డాం. ఇప్పుడు నీరు పెట్టే సమయంలో కరెంట్ లేకపోతే ఏం చేయాలి? అని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కౌలు రైతు పరిస్థితి మరింత భారంగా ఉంటుంది. భూమి తనది కాదు. పంట నష్టం వచ్చినా కౌలు మాత్రం చెల్లించాల్సిందే. పంట బాగా పండితేనే పెట్టుబడి తిరిగి వస్తుంది. ఆదాయం మిగులుతుంది. అదే పంట దెబ్బతింటే అప్పులు, కౌలు, పెట్టుబడుల భారం రైతు నెత్తినే పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పంట చేతికొచ్చే దశలో విద్యుత్ సమస్య తలెత్తడం కౌలు రైతులను కలవరపెడుతోంది.

**నీరు పెట్టలేకపోతున్నా.. పంటను కాపాడుకోలేకపోతున్నా..**

పొలంలో పంట పరిస్థితిని చూసినప్పుడల్లా భాస్కర్ ఆవేదనకు గురవుతున్నాడు. ఒకవైపు పెట్టిన పెట్టుబడి. మరోవైపు పంటను కాపాడుకోవాలన్న తపన. కానీ నీరందించేందుకు విద్యుత్ సరఫరా సహకరించకపోవడంతో రైతు చేతులు కట్టేసినట్లవుతోంది. చేతికొచ్చిన పంటకు చివరి దశలో నీరు అందక ఎండిపోతే. రైతు చేసిన ఆరుగాలం శ్రమకు విలువ ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి..**

వ్యవసాయానికి అవసరమైన సమయంలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే నష్టం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. పంట ఎండిపోతే. రైతు గుండె ఎండిపోతుంది!రైతు పొలంలో పంట మాత్రమే పెరగదు. అతని ఆశలు కూడా పెరుగుతాయి. విత్తనం వేసిన రోజు నుంచి పంట చేతికొచ్చే రోజు వరకు కుటుంబం మొత్తం ఆ పంటపైనే ఆశలు పెట్టుకుంటుంది. అలాంటి పంటకు కీలక సమయంలో నీరు అందక ఎండిపోతుంటే. ఆ బాధను భరించడం రైతుకు అంత సులభం కాదు.

## కొత్తగా 2 పోలీస్‌స్టేషన్లు, 3 శాంతి భద్రతల డివిజన్లు – ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు చేపట్టింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో మార్పులు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. 3 కొత్త శాంతి భద్రతల డివిజన్లు, 2 కొత్త పోలీస్ స్టేషన్లన ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు రెండు ట్రాఫిక్ జోన్లుగా ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌ను పునర్వ్యవస్థీకరించింది. 3 ట్రాఫిక్ డివిజన్లు, 3 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి మార్చింది. మొయినాబాద్, ఆమనగల్, కొత్తూరు పేర్లతో కొత్త శాంతిభద్రతల డివిజన్లను ఏర్పాటు చేసింది. అజీజ్‌నగర్‌లో కొత్త పీఎస్, మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ డివిజన్లు ఏర్పాటు చేసింది. శంషాబాద్ పీఎస్ పేరు మార్పుశంషాబాద్ పోలీస్‌స్టేషన్ పేరును పెదషాపూర్?గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఠాణా పరిధిలోని కొన్ని ప్రాంతాలూ మారాయి. పెదషాపూర్ స్టేషన్‌ను షాద్‌నగర్ జోన్ కొత్తూరు డివిజన్, జోన్ పరిధిలోకి చేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో శంషాబాద్, ఆర్జీఐఏ పేర్లతో రెండు పీఎస్‌లు ఉండేవి. ఇప్పుడు ఆర్జీఐఏ పీఎస్‌ను శంషాబాద్‌గా పేరు మార్చింది. గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది. రెండు ట్రాఫిక్ జోన్లుగాఫ్యూచర్‌సిటీలో ఉన్న ట్రాఫిక్ జోన్‌ను ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 పేర్లతో రెండు ట్రాఫిక్ జోన్లుగా ఏర్పాటు చేసింది. మొయినాబాద్, కొత్తూరు, ఆమనగల్ పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ పీఎస్‌లు ఏర్పాటు చేసింది. షాబాద్, మొయినాబాద్, అజీజ్‌నగర్ ఠాణాలు మొయినాబాద్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందిమూడు మహిళా పోలీస్‌స్టేషన్లకు అంకురార్పణనూతనంగా అజీజ్‌నగర్ ఠాణా ఏర్పాటైంది. మొయినా బాద్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను ఈ ఠాణా పరిధిలోకి తీసుకొచ్చారు. జోన్‌కు ఒకటి పీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది. రెండు ట్రాఫిక్ చొప్పున మహేశ్వపీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది. రెండు ట్రాఫిక్ రం, చేవేళ్ల, షాద్‌నగర్ పేర్లతో మూడు మహిళా పోలీస్‌స్టేషన్లకు అంకురార్పణ చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ ఠాణా ప్రస్తుతం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో ఉంది. దాన్ని ఫ్యూచర్‌సిటీ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి తీసుకొచ్చింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధి పూర్తిగా మారింది. గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్?కు మీర్‌ఖాన్‌పేటగా పేరు పెట్టారు.

## నా వీడియోలను మార్ఫింగ్ చేశారు: బీఆర్ఎస్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ ఫైర్



**హైదరాబాద్:** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోప ణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయి స్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఢిల్లీలో మీడి యాతో మాట్లాడిన చామల... బీఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడు తున్నం దుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారిపై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు. ఈ ఘటనపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమిస్తాం.. మంద కృష్ణ మాదిగ హెచ్చరిక



**హైదరాబాద్:** ఎస్సీ రోస్టర్ పాయింట్లలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు తగిన వాటా దక్కలేదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం రాత్రి జరిగిన ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎం హామీ అమలు చేయాలిజనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మంద కృష్ణ కోరారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రోస్టర్ సవరణ పేరుతో మరో వివాదానికి తెరతీయడం సరికాదన్నారు. ఐక్యంగా ఉద్యమిద్దాంకుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం మాలలు సహా అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై వచ్చే మార్చిలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలను కలుపుకుని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల నిర్మూలన కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని మంద కృష్ణ తెలిపారు.

## దసరాకు సొంతూళ్లకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్ – ఆర్టీసీ బస్సు మీ ఇంటికే వస్తుంది



**హైదరాబాద్:** సెలవులు వస్తున్నాయంటే విద్యార్థుల్లో ఎక్కడా లేని ఉత్సాహం వచ్చేస్తుంది. ఇంటికి వెళుతున్నామనే సంతోషం ఒకవైపు ఉంటే, సెలవుల కారణంగా వాహనాల రద్దీపై ఆందోళన మరోవైపు ఉంటుంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు తమ వస్తువులతో ప్రయాణాలు చేస్తూ అవస్థలు పడుతుంటారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఆర్టీసీ విద్యార్థులకు శుభవార్త చెప్పింది. హైదరాబాద్ నగరం పరిధిలోని వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు, దసరా సెలవులకు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ మంగళవారం వెల్లడించారు. విద్యార్థులు ఉండే వసతి గృహ ప్రాంతాలు, కళాశాలల నుంచి ప్రత్యేక బస్సుల ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతేకాకుండా వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, టౌన్‌షిప్‌లలో నివసించేవారికి వారి ప్రాంతానికే ప్రత్యేక బస్సులు పంపుతామన్నారు. అయితే కనీసం 30 మంది ప్రయాణికులు ఉండాలన్నారు. ఈ నంబర్లకు సంప్రదించండిబీరంగూడ, కూకట్‌పల్లి, లింగంపల్లి, గచ్చిబౌలి, పటాన్?చెరు, దుండిగల్, మియాపూర్, మాదాపూర్, బాలానగర్ నివాసితులు కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (డీఆర్ఎం) 99562 26148 ను సంప్రదించాలి. మల్కాజిగిరి, రేతిఫైల్, ఉప్పల్, సికింద్రాబాద్, ఏఎస్‌రావు నగర్, తార్నాకలో నివాసం ఉంటున్నవారు సికింద్రా బాద్ డీఆర్ఎంను – 99592 26142 సంప్రదించాలి. కళాశాలలకు, పాఠశాలలకు సెలవులు ఇచ్చే సందర్భాల్లో విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. అయితే రైళ్లు, బస్సుల రద్దీ కారణంగా అనేక ఇబ్బందుకు పడుతూ తమ గ్రామాలకు చేరుకుంటారు. గతంలో ఈ తరహా సదుపాయాలు కరవై విద్యార్థులు అవస్థలు ఎదుర్కొన్నారు. ప్రయాణ రద్దీని దృష్టిలో ఉంచుకొని తమ ఊళ్లకు వెళ్లకుండా నగరంలోనే అనేకమంది విద్యార్థులు ఉండిపోయేవారు. ఆర్?టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులకు మేలు చేసే అవకాశం ఉంది.

## హైదరాబాద్ లో 30 మంది ముస్లిం ఓటర్ల తొలగింపు యత్నం.. బీజేపీ ఏజెంట్‌పై కేసు



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఓటర్ల జాబితా నుంచి 30 మంది ముస్లింల పేర్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్‌పై కేసు నమోదైంది. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఈ ఘటన రాజకీయంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే, ముషీరాబాద్ నియోజకవర్గంలోని సూర్య నగర్ పోలింగ్ స్టేషన్ నెం. 210 పరిధిలో ఎస్. బాలచందర్ అనే బీజేపీ బూత్ ఏజెంట్, 30 మంది ఓటర్ల పేర్లను తొలగించాలని కోరుతూ సెప్టెంబర్ 28న ఫారం-7 దరఖాస్తులను సమర్పించారు. బాధితులంతా ముస్లిం వర్గానికి చెందినవారే. అధికారులు వాటిని మూకుమ్మడిగా స్వీకరించేందుకు నిరాకరించడంతో, అతను ఆ పత్రాలను అక్కడే వదిలివెళ్లినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ముషీరాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) టి. ప్రవీణ్ కుమార్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులు జరిపిన విచారణలో ఆ 30 మంది ఓటర్లు వారి చిరునామాల్లోనే నివసిస్తున్నట్లు నిర్ధారణ అయింది. దీంతో, దురుద్దేశంతోనే బాలచందర్ ఈ చర్యకు పాల్పడ్డారని ఈఆర్ఓ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బాలచందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు తీవ్రంగా స్పందించాయి. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని, దీనిపై సిట్ విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మరోవైపు, ఈ ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఫారం-7 దుర్వినియోగంపై నమోదైన తొలి ఎఫ్ఐఆర్ ఇదే కావడం గమనార్హం.

## అక్రమమని తేలితే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతా




**మహబూబ్ నగర్ :** అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ) తిప్పికొట్టారు. తాను అరగుంట భూమిని అక్రమంగా సంపాదించినట్లు రుజువు చేస్తే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతానని మంత్రులకు సవాలు విసిరారు. పాలమూరు జిల్లాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వందలాది ఎకరాల భూమిని సంపాదించారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూడు సంవత్సరాలైన కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు నేటికి రుజువు చేయలేక పోయారని విమర్శించారు. వ్యతిరేక ప్రచారాలు చేస్తే చట్టబద్ధంగా ఎదుర్కుంటా మని హెచ్చరించారు. పానగల్ వ్యవసాయ క్షేత్రం తన కష్టార్జితమని వెల్లడించారు. 663 సర్వే నంబర్ ఉబేద్దుల కొత్వాల్ చెందినదని, ఇందులో అధికారులపై ఒత్తిడి చేసి మా అమ్మాయికి చెందిన అరగంట అక్రమమని తేల్చారని ఆరోపించారు. ప్రభుతంపై నిత్యం పోరాడుతున్న తనపై వ్యక్తిగత కక్షకు పాల్పడుతున్నారు. అన్ని ఆస్తులు బహిరంగ పరుస్తా. మీకు చేతనైతే మీడియా సాక్షిగా తనపై చేసిన భూ ఆక్రమణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అసూయా, కుయుక్తులతో రాజకీయ మనుగడకు తావు లేదని, దమ్ముంటే ఛాలెంజ్ స్వీకరించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మంత్రులకు సూచించారు.

## విద్యుత్ కోతలపై రాయపోల్ మండలంలో రైతుల ధర్నా



**రాయపోల్ అక్టోబర్ అక్టోబర్ 7:** వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నా యని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం చేగుంట--గజ్వేల్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గుర్రాల సోఫా, వీరనగర్ చౌరస్తాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో చేరుకునిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అలాగేవిద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని, గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో సాగు తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించే వరకు కదిలేది లేదని స్పష్టం వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్పష్టమైన గజ్వేల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. స్థానిక ఎసమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

## తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులున్నాయి




**హైదరాబాద్:** కరెంట్ కోసం పవర్ స్టేషన్ల దగ్గర ధర్నాలు చేస్తున్నారు. జాతీయ రహదారులను దిగ్బంధిస్తున్నారు. పొట్టకొచ్చిన చేను ఎండిపోతున్నదని రైతులు పొగిలి పొగిలి ఏడుస్తున్నరని.. ముఖ్యమంత్రికి ఇవేవీ పట్టవు.. ఇవేవి వినబడవని శాసన మండలి బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల బ్రతుకులు ప్యారడైజ్ సినిమాలో మాలిక్ చేతిలో సవారీల బ్రతుకుల్లా మారాయని తెలంగాణలో నీరో రాజ్యం కంటే దారుణ పరిస్థితులు ఉన్నాయి. కేసీఆర్‌పైన నిరంతరం విషం చిమ్ముతున్నారని అన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు ప్రతిపక్షంపై కేసులు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని.. పోలీసులు ప్రతిపక్ష నేతల ఇళ్ల వద్ద బందీలుగా మారారు. కాంగ్రెస్ నేతల బౌన్సర్లలాగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతల రిమాండ్ ను కోర్టులు రిజెక్ట్ చేస్తున్నాయి. రాష్ట్రంలో బరితెగింపు పాలన నడుస్తోందని దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో బారికేడ్లు ఎక్కి నిరసన చేస్తున్నారు. ఢిల్లీలో బడే భాయ్ మోదీ కేసులు పెట్టలేదు. ఇక్కడ చోటే భాయ్ కేడీ అరెస్టులు చేస్తున్నారు.. మెడికవర్ హాస్పిటల్ ముందు ఫ్లెక్సీలు పెడితే అరెస్ట్ చేస్తారా..? కేసీఆర్ ఫామ్ హౌస్‌పై ఫ్లెక్సీలు పెట్టిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోరని ప్రశ్నించారు. బ్యూరో క్రాట్ ఫిర్యాదు చేస్తే అరెస్టు చేస్తారా..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యం.. లిక్కర్ తయారీకి నీళ్ల కరువు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారు. తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదా...? లేని రంకులు అంటగట్టి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టలేదా..? మూడేళ్లలో కాంగ్రెస్ చేసిన ఘనత శూన్యమని.. ప్రజాస్వామ్యం 7వ గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు నిర్బంధాలు కొనసాగిస్తోంది. కేసీఆర్ నిరంకుశ పాలన నడుస్తోందని కొంతమంది మేధావులు అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏమైనా పాలంకుశ పాలన నడుస్తోందా...? రేవంత్ రెడ్డికి సమయం దగ్గర పడిందన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా, హోంమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా నీ పరిస్థితి ఏంటి..? అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.

# ఏపీ విద్యుత్ సంస్థల్లో 627 మందికి కారుణ్య నియామకాల భర్తీ



**అమరావతి, అక్టోబరు 7 :** విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులతో ఆయా ఉద్యోగాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భర్తీ చేసింది. వారి అర్హత ఆధారంగా జూనియర్ ఇంజినీర్, జూనియర్ అసిస్టెంట్, ప్లాంట్ అసిస్టెంట్ తదితర పోస్టులకు నియామక పత్రాలను ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (బుధవారం) అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టాపాటి మాట్లాడారు.ఇప్పటివరకు వివిధ విద్యుత్ సంస్థల్లో మొత్తం 627 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ఏపీఎస్పీ డీసీఎల్‌లో 265, ఏపీఈపీడీసీ ఎల్‌లో 160, ఏపీసీపీడీసీఎల్‌లో 115, జెన్‌కోలో 73, ట్రాన్స్ కోలో 14 పోస్టుల భర్తీ చేసినట్లు వెల్లడించారు. గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా 7,000 మందికి పైగా ఎనర్జీ అసిస్టెంట్ల భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంచలేదని తెలిపారు. గడిచిన మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇస్తున్నామని అన్నారు. 'సూర్య ఘర్' ద్వారా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత/సబ్సిడీ విద్యుత్ లబ్ధి చేకూరుతుందని వివరించారు. సూర్య ఘర్, పీఎం-కుసుమ్ ద్వారా రైతులకు పగటిపూటే నాణ్యమైన విద్యుత్ అందజేస్తున్నామని చెప్పారు. వేల కోట్ల రూపాయలతో కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# మోదీ నాయకత్వంలో స్పష్టమైన దార్శనికత, నిజాయతీ, క్రమశిక్షణ చూశాను

: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా నిరంతరంగా కార్యనిర్వాహక పదవిలో కొనసాగుతున్న సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. 48 ఏళ్ల ప్రజా జీవితంలో ఎన్నో ప్రభుత్వాలు మారడం, ఆర్థిక వ్యవస్థల్లో మార్పులు, సాంకేతిక విప్లవాలు, నాయకుల ఎదుగుదల, పతనాలను చూశానని తెలిపారు. మోదీ ప్రయాణాన్ని అసాధారణంగా నిలిపిన అంశాల్లో స్పష్టమైన దార్శనికత, నిజాయితీ, క్రమశిక్షణ, సూక్ష్మ పరిశీలనతో పాటు నిర్ణయాలను అమలు చేసే సామర్థ్యం కీలకమని అన్నారు.కరోనా, యుద్ధాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి, వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం మధ్య భారత్ స్థిరంగా ముందుకు సాగిందని, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, సాంకేతిక వినియోగం, పారిశ్రామికతను ప్రోత్సహించడంలో పురోగతి సాధించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రపంచ వేదికపై భారత్ మరింత ఆత్మవిశ్వాసంతో ఎదిగిందని అన్నారు.



ఒక తరం దిశను నిర్దేశించే అవకాశం కొద్దిమంది నాయకులకే లభిస్తుందని, అలాంటి నాయకుల్లో మోదీ ఒకరని సీఎం అభిప్రాయపడ్డారు. అభినందనలు తెలిపిన మంత్రులు : ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్లు అధికార ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మోదీ సేవలను కొనియాడారు. ప్రజా సేవను జీవిత ధ్యేయంగా చేసుకుని నిబద్ధత, క్రమశిక్షణతో సుపరిపాలన అందిస్తూ వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రాధాన్యతను చాటుతున్న తీరు అభినందనీయమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నవభారత నిర్మాణానికి కృషి చేస్తున్న మోదీ నాయకత్వంలో దేశం మరిన్ని విజయాలు సాధించాలని మంత్రులు ఆకాంక్షించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై ప్రధానిగా కొనసాగుతున్న మోదీ ప్రస్థానం ప్రజాసేవకు నిదర్శనమని అన్నారు. పీఎం కిసాన్, జన్‌ధన్, డీబీటీతో పేదలు, తెలిపారు. మౌలిక వసతులు, స్వదేశీ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధితో పాటు అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్ఠ పెంచడంలో మోదీ నాయకత్వం కీలకమని అన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న ఆయన సంకల్పం స్ఫూర్తిదాయకమని, మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

# 25 ఏళ్ల ప్రజాసేవ.. ప్రధాని మోదీకి అచ్చెన్నాయుడు అభినందనలు

**అమరావతి, అక్టోబర్ 7:** ప్రభుత్వ నాయకత్వంలో నేటితో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై దేశ ప్రధానిగా కొనసాగుతున్న మోదీ ప్రస్థానం ప్రజాసేవకు నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసం, క్రమశిక్షణ, దేశాభివృద్ధి పట్ల నిబద్ధతే మోదీ నాయకత్వానికి బలమని చెప్పుకొచ్చారు. పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు.. అన్నదాతల సంక్షేమానికి మోదీ పెద్దపీట వేశారన్నారు. జన్‌ధన్, ప్రత్యక్ష నగదు బదిలీలతో సామాన్యులకు సంక్షేమ ప్రయోజనాలు చేరువయ్యాయని తెలిపారు. పేదల అభ్యున్నతి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారని మంత్రి తెలిపారు. మౌలిక వసతులు, స్వదేశీ ఉత్పత్తులు, శాస్త్ర సాంకేతిక రంగాలకు మోదీ ప్రోత్సాహం అందించారన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్ఠను పెంచడంలో మోదీ నాయకత్వం కీలకమని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన



దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే మోదీ సంకల్పం స్ఫూర్తిదాయకమన్నారు. మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.ప్రజాసేవలో మోదీ నిబద్ధత స్ఫూర్తిదాయకం: మండిపల్లిప్రభుత్వ నాయకత్వంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజా సేవను జీవిత ధ్యేయంగా చేసుకుని, నిబద్ధత, క్రమశిక్షణతో దేశ సేవలో ముందుకు సాగుతున్న మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానిగా మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, ప్రగతి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. దేశ అభివృద్ధి, భారత కీర్తిని ప్రపంచ నలుమూలలకు చాటేలా మోదీ కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రాధాన్యాన్ని చాటుతూ, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యనిస్తూ ప్రధాని పనిచేస్తున్నారని కొనియాడారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశంలో సవాళ్లను ఎదుర్కొంటూ నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించిన విజేత మోదీ అని మంత్రి అన్నారు. ప్రజాసేవలో మోదీ నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావం స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో కూడా ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# భోగాపురంతో ఉత్తరాంధ్ర మినీ ఎకనామిక్ సిటీగా మారుతుంది

**విశాఖపట్నం, అక్టోబరు 7 :** ఉత్తరాంధ్ర ప్రాంతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో మినీ ఎకనామిక్ సిటీగా తయారవుతుందని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో వలసలు ఇంకా ఉన్నాయని.. వాటిని రూపుమాపుతామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఏపీకి ప్రైడ్‌గా ఉందని వివరించారు. ఉత్తరాంధ్రలో అనేక వనరులు ఉన్నాయని వెల్లడించారు. ( బుధవారం) విశాఖపట్నంలో రామ్మోహన్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండున్నరేళ్లలో రూ. 14 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని తెలిపారు. 216 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని ప్రస్తావించారు. గూగుల్ 2.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఉత్తరాంధ్రలో పెడుతుందని చెప్పుకొచ్చారు. ఫాస్టెస్ట్ గవర్నమెంట్‌గా ఏపీ పనిచేస్తోందని ఉద్ఘాటించారు. 12 నెల్లలోనే పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు రూ. 22 వేల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చామని



వెల్లడించారు. దేశంలో ప్రతి 45 రోజులకు ఓ ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్, అమరావతిలలో ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మంత్రి నారా లోకేశ్ అనేక ఉద్యోగాలకు రూపకల్పన చేస్తున్నారని వివరించారు. ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ వస్తోందని అన్నారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జరుగుతోందని చెప్పారు. సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. 28 పరిశ్రమల స్థాపనకు అనుమతి ఇచ్చామని ప్రస్తావించారు.

# భారత్‌ను మరింత ఉన్నతస్థాయికి మోదీ తీసుకెళ్తున్నారు

**అమరావతి, అక్టోబరు 7 :** గుజరాత్ నుంచి న్యూఢిల్లీ వరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాణం దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, భారతదేశ అభివృద్ధికి నిశ్చలమైన నిబద్ధతతో సాగిందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. మోదీ పాలనా ప్రస్థానంపై లోకేశ్ ప్రశంసలు కురిపించారు. ఆయన నాయకత్వంలో మన దేశం మరింత నమ్మకంతో, అధిగమించాలనే ఆకాంక్షతో, ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదంగా ఎదుగుతుండటాన్ని ఒక తరం భారతీయులు చూశారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు. దిశగా పనిచేస్తున్న తరుణంలో, పెద్దగా ఆలోచించే, చిన్న చిన్న విషయాలపై కూడా




దృష్టి సారించే, భారీ స్థాయిలో పనులను అమలు చేసే మోదీ సామర్థ్యం ప్రజాజీవితంలోని మనందరికీ నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మంత్రి లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ అద్భుతమైన మైలురాయిని పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. మోదీ భారత్‌కు మరిన్ని సంవత్సరాల పాటు సేవ చేయాలని ఆశించారు. గుజరాత్ నుంచి న్యూఢిల్లీ వరకు ఆయన ప్రయాణం దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.

# ఢిల్లీ తరువాత విజయవాడలో సరస్ మేళా

**అమరావతి:** విజయవాడ, అక్టోబర్ 7: వచ్చే పది రోజుల్లో విజయవాడ ఉత్సవాలకు వేదికగా మారుతుందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఢిల్లీ తరువాత విజయవాడలో సరస్ మేళా నిర్వహిస్తున్నారని.. ఈనెల 15వ తేదీన భారత రాష్ట్రపతి ముఖ్య అతిథిగా వస్తున్నారని తెలిపారు. సరస్ మేళాను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని రాష్ట్రాల నుంచి డ్వాక్రా మహిళల ఉత్పత్తులతో 650 షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో 2500 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పున్నమి ఘాట్‌లో ఒక వైపు సరస్ మేళా, మరో వైపు విజయవాడ ఉత్సవ్ ఉంటుందని తెలిపారు.సరస్ మేళా ఈనెల 13 నుంచి 30 వరకు జరుగుతుందని ఎంపీ అన్నారు. ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న సీఎం ఆలోచనకు సరస్ మేళ అద్దం పడుతుందని వెల్లడించారు. మోదీ ఆలోచనలకు అనుగుణంగా సరస్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని రాష్ట్రాల ఆహారపు విశేషాలతో ఫుడ్ ఫెస్టివల్ ఉంటుందని చెప్పారు. వచ్చే పదిహేను రోజుల్లో ఇళ్లు, వ్యాపార కేంద్రాలను అందంగా అలంకరించుకోవాలని కోరారు. సరస్ మేళా, దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ మూడూ ఒకే సమయంలో జరగడం పెద్ద పండుగన్నారు.అనేక రాష్ట్రాల నుంచి సీఎంలు, కేంద్ర మంత్రులు, అనేక మంది ప్రముఖులు తరలిరానున్నారని కేశినేని తెలిపారు.



చాలా మందికి ఆహ్వానాలు అందజేశామని, ఇతర రాష్ట్రాల సీఎంల షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉందన్నారు. తిరుమలకు ఎంతోమంది రావడం ద్వారా విశిష్టత పెరిగిందని తెలిపారు. ఇప్పుడు ఇక్కడ అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రముఖుల ద్వారా దేశం మొత్తం విజయవాడ వైపు చూస్తుందన్నారు. వారు దర్శనం చేసుకునే సమయంలో మాత్రమే కొంత ఇబ్బంది ఉంటుందని అన్నారు. ప్రజలు, మీడియా కూడా ఈ మూడు ఉత్సవాలను దిగ్విజయం చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పున్నమి ఘాట్‌లోని 18 ఎకరాల్లో సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ జరుగుతుందన్నారు.రేపు (గురువారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పిల్లలకు విజయవాడ ఉత్సవ్‌పై వివిధ రకాల పోటీలు జరుగుతాయని, తల్లిదండ్రుల సమక్షంలో యాభై రకాల పోటీలను నిర్వహిస్తున్నారని ఎంపీ తెలిపారు. సరస్ మేళా విజయవాడకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మేళా జరుగుతుందని చెప్పారు. అమ్మవారి ఉత్సవాలు ఈనెల 20 వరకు జరుగుతాయని.. ఆ తర్వాత 30వ తేదీ వరకు విజయవాడ ప్రజలంతా సరస్ మేళాకు తరలివస్తారన్నారు. నాలుగో పండుగగా ఏపీ, కర్ణాటక రంజీ మ్యాచ్‌కు అంతర్జాతీయ క్రీడాకారులు వస్తున్నారని వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా లైవ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు కూడా జరుగుతాయన్నారు. సరస్ మేళాలో షాపుల కేటాయింపు మొత్తం ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# గోదావరి డెల్టా ముంపు పరిష్కారానికి రూ.13.4 కోట్లతో డీపీఆర్

**విజయవాడ, అక్టోబర్ 7:** గోదావరి డెల్టా ఆధునికీకరణపై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. గోదావరి డెల్టా శాశ్వత ముంపు పరిష్కారం కోసం రూ.13.4 కోట్లతో చేసిన లైడార్ సర్వేతో డీపీఆర్ తయారు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఈస్టర్న్ డెల్టాకు రూ.1137 కోట్లతోనూ, సెంట్రల్ డెల్టాకు రూ.1268 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. త్వరలోనే గోదావరి వెస్టర్న్ డెల్టా అంచనాలు కూడా సిద్ధం చేసి అందించాలని ఏజెన్సీ ప్రతినిధులను మంత్రి ఆదేశించారు. కాలువలు, డ్రైన్స్, బండ్ లెవల్, డీసిల్టింగ్, లాక్‌లు, షట్టర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని నిమ్మల సూచించారు. పూడుకుపోయిన సీ మౌత్‌ల వద్ద, డ్రెడ్జింగ్ పనులకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. గోదావరి



దిగువన ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, నరసాపురం, భీమవరం వంటి ప్రాంతాలలో సముద్రంలో కలిసే డ్రెయిన్స్ పూడికపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బ్రిటీష్ కాలంలో నిర్మించి, నేడు శిథిలావస్థకు చేరుకున్న లాక్‌లు, అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల మరమ్మత్తులు లేదా కొత్తవి నిర్మాణంపై దృష్టిపెట్టాలని చెప్పారు.లైడార్ సర్వే చేసిన ఐఐఎస్‌సీ టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసే ముందు, స్థానిక నీటి సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధుల అనుభవాన్ని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. డీపీఆర్‌లు సిద్ధం అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు ప్రయత్నం చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, గోదావరి డెల్టా టెక్నాలజీస్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. 12 అజెండాలకు ఆమోదం

**అమరావతి, అక్టోబర్ 7:** ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. బుధవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. మొత్తం 12 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. రూ. 20.62 కోట్లతో ''మీ×మీ ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. 72 నెలల పాటు అమలు చేయనున్నట్లు తెలిపారు. సేవలో ఉండగానే మరణించిన అర్హత కలిగిన ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. ప్రతి ఏడాది సేవకు రూ.5 వేల చొప్పున.. గరిష్ఠంగా రూ.1.50 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.



గురువారం,
అక్టోబర్ 08, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం



**న్యూ ఢిల్లీ :** 25 ఏళ్లుగా నిరంతర ప్రజాసేవ అందిస్తానని అప్పుడు ఊహించలేద ప్రధాని మోదీ అన్నారు. ప్రజా ఆశీర్వాద బలమే తనను ఇంతకాలం నడి పించిందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన నిరంతర ఆశీస్సులు, విశ్వాసం వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ఈసం దర్భంగా ఆశీస్సులు అందించిన దేశ ప్రజలం దరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. ప్రజలు, భగవంతుడి ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తానన్నారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల నిరంతర ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ ప్రయాణాన్ని, ప్రజలతో గుర్తుచేసుకున్నారు. 2001లో గుజరాత్ సీఎంగా తొలి అడుగు2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. అప్పటివరకు ఎన్నుకోబడిన పదవిలో పనిచేసిన అనుభవం తనకు లేకపోయినా, ప్రజా జీవితంలో కీలక బాధ్యతలు చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. అప్పట్లో 25 ఏళ్ల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగుతానని తాను ఊహించలేదని మోదీ తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా పలు పర్యాయాలు పనిచేసిన తర్వాత 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో సాధించిన ప్రతి విజయానికి ప్రధాన కారణం ప్రజలేనని స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నా, అందులో కోట్లాది భారతీయుల విశ్వాసం కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన లక్షలాది కార్యకర్తల శ్రమ కూడా తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని పాలనకు మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగినట్లు తెలిపారు. 'ప్రతి అనుభవం ఓ పాఠమే'25 ఏళ్ల ప్రస్థానాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే తనలో మొదట కలిగే భావన కృతజ్ఞతేనని ప్రధాని అన్నారు. తన జీవితంలో ఎదురైన ప్రతి వ్యక్తి, ప్రతి సంఘటన ఏదో ఒక విషయాన్ని నేర్పిందని చెప్పారు. తనను గెలిపించినవారు వినయంగా ఉండటం నేర్పారని, ఓటమి లేదా ఎదురుదెబ్బలు తిరిగి నిలబడే శక్తిని ఇచ్చాయని మోదీ పేర్కొన్నారు. శ్రేయోభిలాషులు ప్రోత్సహించగా, విమర్శకులు తనను తాను లోతుగా పరిశీలించుకునే అవకాశం కల్పించారని చెప్పారు. తనకు మద్దతు ఇచ్చినవారు విశ్వాసం శక్తిని తెలియజేస్తే, తనను వ్యతిరేకించినవారు ప్రజాస్వామ్య బలాన్ని అర్థం చేసుకునేలా చేశారని వివరించారు. 25 ఏళ్ల ప్రస్థానం కేవలం గతాన్ని గుర్తుచేసుకునే సందర్భం కాదని ప్రధాని స్పష్టం చేశారు. భవిష్యత్తు కోసం కొత్త సంకల్పాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయమని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించాలనే లక్ష్యంపై ఎలాంటి సందేహం లేదని మోదీ స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదని మోదీ అన్నారు. దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారని చెప్పారు. తమను తాము 'దేశ సేవకులు, మానవాళికి సేవ చేసే సేవకులు'గా భావిస్తూ పనిచేస్తున్న ప్రతి స్వయంసేవకుడు, కార్యకర్తకు గౌరవంగా నమస్కరిస్తున్నట్లు తెలిపారు. దేశ సేవలో వారి నిబద్ధతను కొనియాడారు. వేదాల నుంచి స్వామి వివేకానంద వరకు గొప్ప ఆలోచనలను నిరంతరం ఆచరిస్తూ వచ్చిన భారతదేశం తనకు సేవ చేసే శక్తిని అందిస్తోందని ప్రధాని అన్నారు. వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వం ఉన్న దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. మానవత్వంపై విశ్వాసం కల్పించిన భారతదేశానికి సేవ చేస్తున్న సమయంలో తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదన్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలుఅంతుకు ముందు 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.

# ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.. కొనసాగుతున్న సహాయక చర్యలు



**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు శిథిలాల కింద చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ ఫైర్ సర్వీస్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి.మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో భవనం కూలినట్లు సమాచారం అందిందని అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం శిథిలాలను తొలగించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. సహాయక చర్యల్లో ఫైర్ సర్వీస్ సిబ్బందితో పాటు స్థానికులు కూడా భాగస్వాములవుతున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు కొందరు కాంక్రీట్ పెళ్లలను చేతులతో తొలగించే ప్రయత్నం చేస్తుండగా, మరికొందరు ఈ విషాద దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ప్రమాదం దృష్ట్యా ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. అంబులెన్సులు, సహాయక వాహనాలు వేగంగా ఘటనా స్థలానికి చేరుకోవడానికి వీలుగా సీమాపురి గోల్ చక్కర్, డీఎల్ఎఫ్ భోపురా పరిసర ప్రాంతాలకు ప్రజలు ఎవరూ రావొద్దని 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజుల క్రితమే సత్యనికేతన్ ప్రాంతంలో ఓ హాస్టల్ భవనం కూలి ఏడుగురు మరణించిన ఘటన మరువక ముందే, మరో భవనం కుప్పకూలడం ఢిల్లీ వాసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# సంస్కృత గురుకులంలో తీవ్ర విషాదం- నలుగురు విద్యార్థుల మృతి!



**ఉత్తర్‌ప్రదేశ్ :** మథురలోని బృందావనంలో విషాదం చోటుచేసుకుంది. ఓ సంస్కృత గురుకులంలో వాటర్‌ట్యాంక్ శుభ్రం చేస్తూ విషవాయువులు పీల్చి నలుగురు విద్యార్థులు చనిపోయారు. మరో విద్యార్థి రుద్ర తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. 14 అడుగుల లోతున్న భూగర్భ నీటిసంపు నుంచి దుర్వాసన రావడంతో విద్యార్థులు శుభ్రం చేసేందుకు యత్నించారు. మోటార్ సాయంతో నీటిని తోడిన తర్వాత అడుగున ఉన్న చెత్తను తీసేందుకు మొదట ఓ విద్యార్థి లోపలికి వెళ్లి స్పృహతప్పి పడిపోయాడు. అతడిని కాపాడేందుకు మరో నలుగురు విద్యార్థులు ట్యాంకులోకి దిగి వారంతా అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే గమనించిన స్థానికులు ఐదుగురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా నలుగురు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. గురుకులానికి అనుమతులు ఉన్నాయా? విద్యార్థులతో వాటర్ ట్యాంక్ ఎందుకు శుభ్రం చేయించాల్సి వచ్చిందన్న కోణంలో విచారించాలని ఆదేశించారు.

# 'రాహుల్‌ను లాక్కెళ్లిన తీరు అవమానకరం'



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్న తీరుపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనను పోలీసులు బలవంతంగా లాక్కెళ్తున్న దృశ్యాలను చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన నిరసనపై కేంద్ర ప్రభుత్వ స్పందన తీవ్రంగా ఖండించదగినదని విమర్శించారు. జర్మనీలోని బెర్లిన్‌లో ముందుగా నిర్ణయించిన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండటం వల్ల ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీలో తాను పాల్గొనలేకపోయానని థరూర్ తెలిపారు. అయితే దూరంగా ఉన్నప్పటికీ తన మద్దతు రాహుల్ గాంధీ, నిరసనకారులకే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్న దృశ్యాలు తనను తీవ్రంగా కలచివేశాయని థరూర్ పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం నిరసన తెలుపుతున్న వ్యక్తులను ఈ విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. దేశంలో 13 కోట్ల ఓటర్ల హక్కులు ప్రమాదంలో ఉన్నాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించిన థరూర్, అలాంటి పరిస్థితుల్లో నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు నిలబడటమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఏమాత్రం సమర్థనీయం కాదని, అది అవమానకరంగా ఉం దని ఆయన విమర్శించారు. బెర్లిన్ నుంచి మద్దతుప్రస్తుతం తాను జర్మనీలోని బెర్లిన్‌లో ఉన్నానని శశి థరూర్‌న ఓ సదస్సులో పాల్గొనే నిబద్ధత కారణంగా ఢిల్లీకి రాలేకపోయానని వివరించారు. అయితే తన మనసంతా ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపైనే ఉందని అన్నారు. చివరకు న్యాయమే గెలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

8 గంటలకు పైగా నిరసనఓటర్ల జాబితా, ఓటు హక్కులకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ నేతలు మంగళవారం ఢిల్లీలో నిరసన చేపట్టారు. పార్లమెంట్ భవన్ ప్రాంగణం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోనే బైఠాయించారు. ఈ నిరసన ఎనిమిది గంటలకు పైగా కొనసాగింది. ఎన్నికల సంఘం కార్యాల యానికి వెళ్లేందుకు అనుమతించాలంటూ కాంగ్రెస్ నేతలు పట్టుబట్టారు. పరిస్థితి సద్దుమణగకపోవడంతో పోలీసులు ఆకాశవాణి భవన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయించే చర్యలు చేపట్టారు. నిరసనకారులను అక్కడి నుంచి తరలించే క్రమంలో రాహుల్ గాంధీతో పాటు ఆయన సోదరి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాను కూడా పోలీసులుశ్రేణులు ఆందోళన చేశారు. రేపటితరాల కోసం పోరాడుతున్న రాహుల్, ప్రియాంకలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ విమర్శించారు. మహారాష్ట్రలోని పుణెలో శివసేన (యూబీటీ) నేతలు ఆందోళన చేశారు. కళ్యాణ్ దొంబల్లీలో కేంద్ర సర్కార్‌కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ నేతలు ర్యాలీ తీశారు. మరోవైపు ఢిల్లీ పోలీసులు తమను నేరస్థులుగా చూశారని విడుదలైన ఇండియా కూటమి నేతలు ఆరోపించారు.

# ఇండియా కూటమి ఎంపీలకు ఖర్గే విందు.. తదుపరి కార్యాచరణపై చర్చ



**న్యూ ఢిల్లీ :**

ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఇండియా కూటమి ఎంపీలకు ఢిల్లీలో లంచ్ ఏర్పాటు చేశారు. జనపథ్ రోడ్ సమీపంలోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ సమావేశం జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభకు చెందిన కూటమి ఎంపీలు ఈ భేటీకి హాజరు కానున్నారు.మంగళవారం రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే పోలీసులు వారిని మధ్యలోనే అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు అక్కడే ధర్నాకు దిగారు. అనంతరం రాహుల్ గాంధీ సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆ తర్వాత విడుదల చేశారు. ఈ పరిణామాల తర్వాతి రోజే ఖర్గే ఎంపీలతో విందు భేటీ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.తదుపరి కార్యాచరణపై చర్చఈ సమావేశంలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టాల్సిన తదుపరి నిరసన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే ఇండియా కూటమిలోని వివిధ పార్టీల నేతలను సమన్వయం చేయడం, ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లడంపై చర్చ జరగనుంది. ఈసీతో సమావేశం కోరుతూ ఎంపీలు లేఖపై సంతకాలు చేసే అంశం కూడా భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ, ఎస్ఐఆర్ అంశాలపై ఇండియా కూటమి ఇప్పటికే ఉమ్మడి ఆందోళనలకు పిలుపునిచ్చింది. తాజాగా ఈసీ కార్యాలయం వైపు చేపట్టిన మార్చ్ కూడా ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఖర్గే నిర్వహిస్తున్న తాజా భేటీ అనంతరం ప్రతిపక్ష కూటమి నుంచి ఎలాంటి నిరసన కార్యక్రమాలు ప్రకటిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# హార్మూజ్ జలసంధిలో మళ్లి ఉద్రిక్తతలు.. గ్యాస్ ట్యాంకర్‌పై దాడి..!



**న్యూ ఢిల్లీ :** ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధి లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న ఒక ఎల్‌పీజీ ట్యాంకర్ పై గుర్తుతెలియని వస్తువులతో దాడి జరిగింది. ఈ ఘటనలో ట్యాంకర్‌ను కొన్ని శిథిలాలు తాకినట్లు యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. ఈ సంఘటనకు సంబంధించి ట్యాంకర్ మాస్టర్ ( నుంచి సమాచారం కొంత ఆలస్యంగా అందింది.అయితే ఈ దాడిలో సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని జరగలేదని పర్యావరణానికి కూడా ఎటువంటి నష్టం వాటిల్లలేదని యూకేఎంటీవో స్పష్టంచేసింది. ప్రస్తుతం ఆ ట్యాంకర్ సురక్షితంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తదుపరి పోర్టుకు చేరుకుంటోందని అధికారులు తెలిపారు. అదేరోజున మరో ట్యాంకర్‌పై కూడా ఇటువంటి దాడి జరిగినట్లు యూకేఎంటీవో పేర్కొన్నది. ఆ ఘటనలో ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.యితే ఆ నౌకకు ఎటువంటి తీవ్రనష్టం జరగలేదని, అది తన ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు. వరుస దాడుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని యూకేఎంటీవో సూచించింది. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరింది.

# తీవ్ర రూపం దాల్చిన పంజాబ్ ఎల్‌పీయూ విద్యార్థుల నిరసనలు

**పంజాబ్:**పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో విద్యార్థుల నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. ఆ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఆపై ఆమె ఆత్మహత్య చేసుకుందన్న వదంతులు వ్యాపించగా.. విద్యార్థులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనల్లో భాగంగా ఆదివారం ఉదయం క్యాంపస్‌లో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన మిగ్-23యూఎమ్‌పైకి ఓ విద్యార్థి ఎక్కారు. మరో పదిమంది విద్యార్థులు మిలిటరీ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలియజేశారు.క్యాంపస్‌లో నినాదాలు చేస్తూ విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. కొందరు కిటికీలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. అక్కడక్కడ యూనివర్సిటీ భవనాలకు నిప్పంటించారు. అలాగే వారు సమీపంలో ఉన్న జలంధర్-ఫగ్వారా నేషనల్ హైవేను దిగ్బంధించి రాకపోకలకు అంతరాయం కలిగించారు.వ్ఫషనల్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిందని, దీంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని శనివారం రాత్రి సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. దీంతో విద్యార్థులు నిరసనకు దిగారు. సెప్టెంబర్ 24న యూనివర్సిటీ హాస్టల్లో ఉన్న ఓ యువతిపై కొందరు దారుణానికి ఒడిగట్టారని వారు ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై పోలీసులు ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే యూనివర్సిటీ యాజమాన్యం మాత్రం వదంతులను

# కేపీఎస్‌సీ రిక్రూట్మెంట్ కేసులో చైర్మెన్ శివశంకరప్ప, సభ్యురాలు బీవీ గీత అరెస్టు



**న్యూఢిల్లీ:** సస్పెన్షన్‌కు గురైన కర్నాటక పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మెన్ శివశంకరప్ప ఎస్ షౌకార్, కేపీఎస్‌సీ సభ్యురాలు బీవీ గీతలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. బెంగుళూరులోని డాలర్స్ కాలనీలో శివశంకరప్ప ఇంట్లో ఇవాళ ఈడీ సోదాలు నిర్వహించింది. కేపీఎస్‌సీ రిక్రూట్మెంట్ కేస.లో సస్పెండ్ అయిన ఐఏఎస్ ఆఫీసర్, కేపీఎస్సీ మాజీ ఎగ్జామ్ కంట్రోలర్ జ్ఞానేంద్ర కుమార్ గంగావర్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే. ఈ కేసులోనే రాజకీయ కార్యకర్త బసవరాజ్ కన్నాలేను కూడా ఈడీ విచారించింది. ప్రస్తుతం ఆ ఇద్దరూ బెంగుళూరులోని సెంట్రల్ జైలులో ఉన్నారు.మంగళవారం ఉదయం శివశంకరప్ప ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు ఆయన నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన్ను రాత్రి అదుపులోకి తీసుకున్నారు. డాలర్స్ కాలనీలో ఉన్న బీవీ గీతను మరో ఈడీ బృందం అదుపులోకి తీసుకున్నది. శివశంకరప్ప సమీప బంధువు, పరీక్షల్లో ఎక్కువ మార్కులు స్కోర్ చేసిన సుగురేశ్ అనే వ్యక్తి నుంచి ఈడీ స్టేట్మెంట్ తీసుకున్నది. సుగురేశ్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా శివశంకరప్పను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.జనవరి 8వ తేదీన పశువైద్య శాఖలో 400 ఆఫీసర్, గెజిటెడ్ పోస్టులకు జరిగిన పరీక్షలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రశ్నాపత్రాన్ని లీక్ చేయడం, ఆ తర్వాత ఉద్యోగం కోసం డబ్బులు, ఇంటర్వ్యూ సమయంలో లంచం డిమాండ్ చేసినట్లు ఈ కేసులో ఆరోపణలు ఉన్నాయి. అయితే పరీక్షకు ముందు రోజు రాత్రి శివశంకరప్ప ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అగ్రికల్చర్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ కలిగి ఉన్న శివశంకరప్ప.. 2019లో కేపీఎస్సీ సభ్యుడిగా చేరారు. ఆ తర్వాత 2021లో చైర్మెన్ అయ్యారు.ఆయనపై మరో కేసు కూడా ఉన్నది. తప్పుడు ఆదాయ పత్రాలతో శివశంకరప్ప కుమార్తె ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కర్నాటక హైకోర్టు ఆయన్ను తీవ్రంగా తప్పుపట్టింది. 400 వెటర్నరీ ఆఫీసర్ల నియామకాల కేసులో సీఐడీ ఆయనపై దర్యాప్తు చేపట్టింది. అయితే అభ్యర్థుల ఎంపిక విషయంలో మధ్యవర్తుల ద్వారా అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు గుర్తించారు. ఈ స్కామ్‌లో జరిగిన మనీల్యాండరింగ్ కోణాన్ని కూడా ఈడీ విచారిస్తున్నది.

# సంపాదకీయం

## వర్గ దృక్పథం లేకపోతే?




కర్మభూమి, వేదభూమి అని పిలువబడే మన దేశం, ఇంతకూ 'కుల సమాజమా?, వర్గ సమాజమా? ఈ చర్చ రెండు రాజకీయ సైద్ధాంతిక శిబిరాల మధ్య అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ అంశం గురించి ఒక విమర్శనాత్మక దృక్పథంతో, చారిత్రక కోణంలో గతితార్కికంగా చర్చించాల్సింది పోయి.. వితండ వాదాలతో, ఒంటెద్దు పోకడలతో, వ్యక్తి వాదాలకు ప్రాధాన్యతనిస్తూ.. మార్క్స్ -అంబేద్కర్ ఆలోచనా విధానాలకు మధ్య మరింత దూరం పెంచుతున్నారు, కొంతమంది మేధావులు! అయితే ఈ అంశం పట్ల ఎవరికెన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఇది వర్గ సమాజమే! ఇంకా చెప్పాలంటే ఇది 'కులాధిపత్య వర్గ సమాజం!' ఇక్కడ కులంలో వర్గం ఉంది. వర్గంలో కులం ఉంది! వర్గమంటే దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురయ్యే వర్గం అని అర్థం. ఈ దోపిడీ వర్గం ఆధిపత్య కులాల్లో అత్యధిక శాతం ఉంటే, అణచివేత కులాల్లో తక్కువ శాతం ఉంది. రెండు శిబిరాల్లోనూ ఎక్కువ తక్కువ శాతంగా ఈ దోపిడీ వర్గం బహిరంగంగానూ, స్వాభావికంగానూ తిష్ట వేసి ఉంది!మరి ఈ దోపిడీ వర్గాన్ని, దాని స్వభావాన్ని ఎట్లా గుర్తించాలి అంటే, 'వర్గ దృక్పథం' అనే చైతన్య జ్ఞానాన్ని అలవర్చుకుని పరిశీలించడం ద్వారా మాత్రమే, మనం గుర్తించగలము! ఇంతకూ 'వర్గ దృక్పథం' అంటే ఏమిటి? సమాజాన్ని చారిత్రక పరిణామాల నేపథ్యంలో సామాజిక అంశాలను, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను, గతి తార్కికంగా విశ్లేషించి అర్థం చేసుకునే సైద్ధాంతిక దృక్పథమే – ఈ వర్గ దృక్పథం! దీన్నే 'శ్రామికవర్గ దృక్పథం, మార్క్సిస్టు వర్గ దృక్పథం' అని కూడా అంటారు. సమాజంలో నిరంతరం, ఉత్పత్తి శక్తుల (శ్రామిక వర్గ ప్రజల) శ్రమలను దోపిడీ చేసే ధనిక వర్గానికి -శ్రామిక వర్గ ప్రజలకు మధ్య జరిగే పోరాటాన్ని, గతి తార్కికంగా విశ్లేషించి అర్థం చేసుకునే దృక్పథమే ఈ వర్గ దృక్పథం! సమాజ సంపద కొందరి దగ్గరే ఏ విధంగా పోగు పడుతుందో, శాస్త్రీయంగా సైద్ధాంతికంగా తెలియజేప్పే ఆలోచన మార్గం ఇది! వ్యాపారాలు, రాజకీయాలు, భూ కబ్జాలు, శ్రమ దోపిడీ అనే సాధనాల ద్వారా.. నిరంతరం ఈ దోపిడీ వర్గాలు ఏ విధంగా దోపిడీ కొనసాగిస్తున్నాయో, ఏ విధంగా ప్రకృతి సంపదను సొంతం చేసుకుంటున్నాయో, ఏ విధంగా సమాజంలో సామాజిక సాంస్కృతిక అసమానతలను పెంచి పోషిస్తున్నాయో తెలియజెప్పే మార్గమే – ఈ వర్గ దృక్పథం!ఇంతకూ ఈ శ్రామిక వర్గ చైతన్యం మన నాయకుల్లో, ప్రజల్లో లేకపోతే ఏమవుతుంది అంటే.. 'వారిలో కులతత్వం బానిసత్వం పెరిగి, సమాజంలో మరింత సామాజిక అసమానతలు బలపడడానికి దోహదమవుతుంది! దోపిడీ చేసే వాళ్ళు మన కులపోల్లే కదా, మన వర్గపోళ్ళే కదా అనీ, సమర్థించుకునే బలహీనత ఏర్పడుతుంది! ఈ విధంగా ఈ 'దోపిడీ స్వభావ గుట్టును కనిపెట్టే' వర్గ చైతన్యమే మనలో లేకపోతే, ఈ దోపిడీ వర్గాలు పన్నే అమానవీయ కుతంత్రపు మాయాజాలం, మనకు ఎప్పటికీ అర్థం కాదు!' అయితే ఇది మార్క్సిస్టు సిద్ధాంతం కదా, మాకెందుకు అని ఎవరైనా భావిస్తే, మార్క్సిజం పట్ల వాళ్లకు సరైన అవగాహన లేదని అనుకోవాల్సి ఉంటుంది. మానవ సమాజం గురించి, ప్రకృతి గురించి; ఈ సమాజంలో ఏర్పడ్డ పేద -ధనిక వర్గాల పుట్టుక గురించి, సామాజిక అసమానతలు, అంటరానితనం గురించి.. అవి ఇంకా ఎందుకు కొనసాగుతున్నాయో, వాటి పరిష్కారం ఏమిటో గురించి శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా తెలియజేప్పే మార్గమే ఈ మార్క్సిస్టు వర్గ దృక్పథం! ప్రతి మనిషి ఈ దృక్పథాన్ని ఎందుకు తప్పనిసరిగా కలిగి ఉండాలో తెలుసుకోవాలంటే, ఈ రెండు చిన్న ఉదాహరణలు చెప్పుకుందాం.'అంతకుముందు ఎన్నో వివక్షలు, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు అనుభవించిన నా ప్రజలు.. రిజర్వేషన్లు అమలైన తర్వాత, ఆ రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తూ, ఆర్థికంగా కొంత మెరుగైన జీవితం ఏర్పడేసరికి.. తమ జాతి ప్రజల విముక్తిని, రాజ్యాంగ స్ఫూహను, చివరికి నన్నూ నా మార్గాన్ని కూడా విస్మరించారు అనీ 'అంబేద్కర్ తన చివరి రోజుల్లో చాలా బాధపడ్డారు! అంటే అంబేద్కర్ 'వర్గ దృక్పథం' అనే పదం వాడకపోయినా, అతను ఫీలైన దాంట్లో ఉన్న అంతరార్థం ఇదే. స్వార్థం, అవినీతి, దోపిడీ, ఇలాంటి స్వభావాలు ఏర్పరచుకున్న వాళ్ళు.. అణచివేత కులాల్లో ఉన్నవాళ్లయినా సరే, వాళ్ల వల్ల సమాజానికి గానీ, తమ జాతి ప్రజలకు గానీ ఎలాంటి ఉపయోగం లేదు అనీ, అంబేద్కర్ ఆవేదనలో మనకు అర్థమవుతుంది. కాబట్టి ప్రజల్లో 'వర్గ దృక్పథ చైతన్యం' లేకపోతే, చివరకు అంబేద్కర్ చెప్పిన 'పే బ్యాక్ సొసైటీ' అనే నినాదం కూడా మనవాళ్లకు ఎప్పటికీ అర్థం కాదు!ఇక రెండవ ఉదాహరణ. మార్క్స్, అంబేద్కర్ పుట్టక ముందునుండే, సాధారణ ప్రజలకు నైతికపరమైన, న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు ఏం మాట్లాడతారంటే.. 'తమ్ముడు తనోడే అయినా, ధర్మం తప్పొదు!' అని అంటారు. అంటే దీని అర్థం.. 'స్వార్థంతో, దోపిడీ స్వభావంతో ఉన్న వాళ్ళు.. రక్తసంబంధీకులైనా సరే, బంధువులైన సరే, బయటి వాళ్లు అయినా సరే.. మనం వారిని గుర్తించాలి, ప్రశ్నించాలి, న్యాయబద్ధంగా వ్యవహరించాలి' అని అర్థం. మరి ఈ సామాజిక బాధ్యతను పెంపొందించే చైతన్యం ప్రజల్లో రావాలంటే.. కచ్చితంగా ప్రజల్లో 'వర్గ దృక్పథ చైతన్య జ్ఞానం' ఉండాలి! అందుకే సమాజ మార్పు కోసం అత్యంత నిజాయితీగా, నిబద్ధతగా ఉద్యమిస్తున్న మార్క్సిస్టుల్లో, అంబేద్కరిస్టుల్లో.. వర్గ దృక్పథాన్ని రాజ్యాంగ స్ఫూహను తప్పకుండా పెంపొందించుకోవాలి! నేడు ఆ దృక్పథం కొరవడడం వల్లే నిర్దిష్టమైన లక్ష్యాన్ని, నిర్దిష్టమైన పని విధానాన్ని ఏర్పరచుకోలేకపోతున్నారు! ప్రజలను సమీకరించలేకపోతున్నారు! సమాజంలో నెలకొన్న మనువాద భావజాల పరిస్థితులను, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విష సంస్కృతిని అర్థం చేసుకోలేకపోతున్నారు! ఇప్పటికైనా సామాజిక బుద్ధి జీవులందరూ ఈ అంశం పట్ల దృష్టి సారించి, ప్రజలను ఐక్యం చేసి.. ఐక్య ఉద్యమాలతో రాజ్యాధికారం దిశగా పయనించాల్సిన అవసరం ఉంది! భయంకరమైన మత ఉన్మాద ఫాసిజం, భారత దేశ ప్రజలను కబలిస్తున్న నేటి ఈ దుస్థితిలో.. ఆ ప్రమాదం బారిన పడకుండా ఉండేందుకు.. పార్టీలకు, సిద్ధాంతాలకు అతీతంగా, సామాజిక బాధ్యత ఉన్న ప్రగతిశీల శక్తులందరూ ఏకమై, ఐక్య పోరాటాలు చేయ వలసిన అవసరం ఉంది!

## ఢిల్లీలో కుప్పకూలిన మరో భవనం..

## శిథిలాల కింద పలువురు!

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో మరో భవనం కుప్పకూలిపోయింది. సీమాపురి ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో.. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు ప్రారంభించారు. పక్కనే ఉన్న రెండు మూవు ఇళ్లపైనా భవన శిథిలాలు పడినట్లు తెలిపారు. పలువురిని రక్షించి ఆసుపత్రులకు తరలించామని.. మరో ఇద్దరు, ముగ్గురు శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని భావిస్తున్నట్లు డిసిపి రాజేంద్ర ప్రసాద్ మీనా తెలిపారు. ఢిల్లీ–ఎన్‌సిఆర్ ప్రాంతంలో మంగళవారం రాత్రి భూప్రకంపనలు నమోదయ్యాయని, వాటి కారణంగా భవనానికి పగుళ్లు వచ్చాయని తెలుస్తోంది. అయితే, భవనం కూలిపోవడానికి గల అసలు కారణాలను విచారణ తర్వాత నిర్ధారిస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. నెల క్రితం ఢిల్లీలోని సత్యనికేతన్ ప్రాంతంలో ఓ భవనం కూలిన ఘటనలో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# అమెరికా కనుసన్నల్లో గ్రీన్‌ల్యాండ్

డొనాల్డ్ ట్రంప్ తన మొదటి అధ్యక్ష పదవీ కాలంలో డెన్మార్క్ ఆధీనం లోని గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవచ్చనే ఆకాంక్షను మొదటిసారి ప్రస్తావించారు. 2025 జనవరిలో తిరిగి వైట్‌హౌస్‌కు వచ్చిన తర్వాత కూడా ఆయన గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం విషయమై మరింత గట్టిగా మాట్లాడారు. 'ఎలాగైనా గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా భూభాగంగా చేసుకుంటాం' అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు నాటోలో వ్యవస్థాపక సభ్యదేశమైన డెన్మార్క్‌తోపాటు, యూరప్ లోని అమెరికా మిత్రదేశాల్లో కూడా తీవ్ర అసంతృప్తిని కలిగించాయి. దీనికి ప్రతిస్పందనగా గ్రీన్‌ల్యాండ్‌పై తన సార్వభౌమాధికారాన్ని డెన్మార్క్ మళ్లీ స్పష్టం చేసింది. అయితే ఒక రాజీగా, గ్రీన్‌ల్యాండ్‌లో అమెరికా తన సైనిక ఉనికిని మరింత విస్తరించడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చింది. సెప్టెంబర్ 22న అమెరికా, డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ నాయకులు ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం 'గ్రీన్‌ల్యాండ్‌లో అవసరమైన చర్యలు తీసుకునేందుకు' అమెరికాకు అవకాశం ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. డిమాండ్‌నుంచి కొంత వెనక్కి తగ్గినట్టు కనిపిస్తుంది. అదే సమయంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌కు ప్రధాన భద్రతా రక్షణదారుగా ఉండే పాత్రను మరోసారి బలపరుస్తుంది. ప్రస్తుతం అమెరికా గ్రీన్‌ల్యాండ్ లోని పిటుఫిక్ స్పేస్‌బేస్‌లో సుమారు 150 మంది సైనికులను మోహరించింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా దక్షిణ గ్రీన్‌ల్యాండ్‌లోని నార్సర్సువాక్ ప్రాంతంలో సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అక్కడ అమెరికాకు ఒక వైమానిక స్థావరం ఉండేది. అలాగే తూర్పు ప్రాంతం లోని మాస్టర్స్‌విగ్‌లో కూడా సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. 1951 లో అమెరికా డెన్మార్క్ మధ్య కుదిరిన భద్రతా ఒప్పందం ప్రకారం మంచుతో కప్పబడి ఉన్న గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను నిర్మించడానికి అమెరికాకు విస్తృత హక్కులు లభించాయి. రెండో ప్రపంచ యుద్ధం, ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌తో 30 కి పైగా సైనిక స్థావరాలు, ఇతర సైనిక కేంద్రాలను కలిగి ఉండేది. అయితే ముఖ్యంగా ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) ముగిసిన తరువాత వాటిలో చాలావరకు మూతపడ్డాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యా కార్యకలాపాలు పెరుగుతున్నాయని, గూఢచర్య కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ట్రంప్ పరిపాలనా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మంచు కరుగుతున్న కారణంగా గతంలో




చేరుకోవడం కష్టమయ్యే ప్రాంతాలు ఇప్పుడు అందుబాటు లోకి వస్తుండటంతో ఆర్కిటిక్ ప్రాంతం వ్యూహాత్మకంగా మరింత ముఖ్యమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా ఆ ప్రాంతంలో తన వ్యూహాత్మక స్థితిని బలోపేతం చేసుకోవాలని కోరుకుంటోంది. ఈ వ్యూహంలో గ్రీన్‌ల్యాండ్ కీలక పాత్ర పోషిస్తుందని అమెరికా భావిస్తోంది. ఆ ఒప్పందం ప్రకారం సుమారు 50,000 మంది జనాభా ఉన్న గ్రీన్‌ల్యాండ్ భవిష్యత్తులో స్వతంత్ర దేశంగా మారినా, అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని గౌరవిస్తూ నాటోలోనే కొనసాగుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ఈ ఒప్పందం ద్వారా గ్రీన్‌ల్యాండ్ లోని సైనిక స్థావరాలను అమెరికా నిరవధికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అలాగే నాటోలో లేని శత్రు లేదా ప్రత్యర్థి దేశాలు గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయకూడదని, అలాగే గ్రీన్‌ల్యాండ్ లోని సున్నితమైన రంగాల్లో ప్రధానంగా అరుదైన ఖనిజాలు పెట్టుబడులు పెట్టకూడదని, ఈ ఒప్పందం నిర్దేశిస్తుంది. డెన్మార్క్ ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్‌లో చైనా పెట్టుబడులను అడ్డుకుంది. ఈ ఒప్పందం ఆ పరిమితిని అధికారికంగా స్థిరపరిచినట్టవుతుంది. అందువల్ల ఒప్పందం కాగితాలపై చూస్తే గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్ రాజ్యంలో స్వపరిపాలన కలిగిన స్వయం ప్రతిపత్తి ప్రాంతంగా కొనసాగవచ్చు. అదే సమయంలో, అమెరికా దాని ప్రధాన వ్యూహాత్మక రక్షణ భాగస్వామిగా ఉండి, గ్రీన్‌ల్యాండ్‌పై గణనీయమైన వ్యూహాత్మక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. వాషింగ్టన్, నాటో, డెన్మార్క్‌లకు ఆమోదయోగ్యంగా ఉండే ఒక దౌత్యపరమైన ఏర్పాటుగా ఇది కనిపిస్తుంది. గ్రీన్‌ల్యాండ్ ద్వీపానికి ఒకవైపు అట్లాంటిక్, మరోవైపు ఆర్కిటిక్ జలాలు చుట్టుముట్టి ఉన్నాయి. వాతావరణ మార్పులకు, భూతాపానికి, ఆర్కిటిక్ సముద్రం లోని హిమానీ నదులు, మంచు ఫలకాలు కరుగుతుంటాయి. దీనివల్ల నౌకా రవాణాకు కొత్త మార్గాలు ఏర్పడుతుంటాయి. దీంతో సముద్ర వాణిజ్యం విస్తరించడానికి ఎక్కువగా వీలవుతుందని అమెరికా ఆశ పడుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో ఆర్కిటిక్ జలాల్లో నూతన నౌకా రవాణా మార్గాలను అభివృద్ధి చేయడానికి రష్యా, చైనా దేశాలు కూడా ఆరాటపడుతున్నాయి.

కానీ ఇప్పటి కొత్త ఒప్పందంతో ఆ దేశాల ప్రయత్నాలు సాగకపోవచ్చు. ఇదిలా ఉండగా గ్రీన్‌ల్యాండ్‌లో 35 కీలకమైన ఖనిజాల్లో 25 ముడి ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని 2025లో నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. ఎలక్ట్రిక్, వాహనాలు, బ్యాటరీల్లో ఈ ఖనిజాలను వినియోగిస్తారు.

అలాగే గ్రీన్‌ల్యాండ్ మంచు ఫలకలు కరుగుతుండడంతో చమురు, గ్యాస్, ఇతర కీలకమైన ఖనిజాలను తవ్వి తీయడం సులువవుతుంది. దీంతో చైనాకు గట్టిపోటీ ఇవ్వగలుగుతామని అమెరికా భావిస్తోంది. మొత్తం మీద గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం సంగతి ఎలా ఉన్నా ఒప్పందంతో అనేక లాభాలు కలుగుతాయని అమెరికా ఆశిస్తోంది.

# మోడీ ఉంటే సాధ్యం కానిదేముంది?

పేదరికం శాశ్వతం అనుకున్నాం. నినాదాలు వచ్చాయి కానీ పేదరికం అలాగే ఉండి పోయింది. మోడీ ఒకే పథకంతో కాకుండా, బ్యాంకు ఖాతా, డిబిటి, ఇల్లు, మరుగు దొడ్డి, విద్యుత్, ఉజ్వల గ్యాస్, ఆహార భద్రత, ఆయుష్మాన్ భారత్ బీమాతో పేదల చుట్టూ భద్రతా వలయం అల్లి, అవకాశాలు ఇచ్చి 25కోట్ల మందిని బహుముఖ పేదరికం నుండి బయటకు తెచ్చారు. పద్మ అవార్డుల్లో కూడా మార్పు తెచ్చారు. ఢిల్లీలో పలుకుబడి ఉన్నవారికే కాకుండా, దేశం నలుమూలల్లో నిశ్శబ్దంగా సేవ చేసే, ఎవరికీ తెలియని నిజమైన హీరోలకు తొలిసారిగా గుర్తింపు లభించింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా వేలాది ప్రాణాలు తీసిన నక్సలిజం సమస్యను భద్రత, అభివృద్ధి అనే ద్విముఖ వ్యూహంతో దాదాపు అంతం చేశారు. ఇక్కడ గమనించాల్సింది ప్రతి సమస్య పూర్తిగా పోయిందని కాదు. సమస్య ముందు మనం నిస్సహాయులం అనే పాత మనస్తత్వం పోయింది. కష్టమే మన విధిని నిర్ణయించదు అనే కొత్త ఆత్మవిశ్వాసం దేశంలో వచ్చింది.ప్రధాని నరేంద్ర మోడీ వారసత్వంగా వచ్చిన సవాళ్లను అంగీకరించే మనిషి కాదని నేను ఎప్పుడూ చెబుతాను. ప్రజా జీవితంలో పరిష్కరించలేని సమస్య అంటూ ఏమీ లేదని ఆయన నమ్ముతారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆయన చెప్పిన 'చల్తా హై' నుండి 'బదల్ సక్తా హై' అనే మాటే ఆయన విధానానికి సారాంశం. సమస్యతో రాజీ పడరు, ఇటుక ఇటుకగా పరిస్థితిని మారుస్తారు.నేను ఆయన్ను మొదట పార్టీ సంస్థలో, తరువాత ప్రభుత్వంలో సహచరుడిగా చూశాను. మాలాంటి దశాబ్దాల బిజెపి కార్యకర్తలకు ఆర్టికల్ 370, రామ జన్మభూమి రాజకీయ అంశాలు కావు, ప్రాణమున్న విశ్వాసాలు. వాటి కోసం త్యాగాలు చేశాం. నిజం చెప్పాలంటే, మా కార్యకర్తల్లోనే ఇవి మా



జీవితకాలంలో తీరుతాయా అనే నిరాశ కలిగిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ వాటిని సాధ్యం చేశారు. రాజ్యాంగంలో తాత్కాలిక నిబంధనగా ఉన్న ఆర్టికల్ 370 ఏడు దశాబ్దాలుగా అసాధ్యంగా భావించబడింది. దాని రద్దు బిల్లు ఆమోదం పొందినప్పుడు రాజ్యసభకు అధ్యక్షత వహించే అదృష్టం నాకు దక్కింది. రామ జన్మభూమి ప్రయాణం ఇంకా పెద్దది. తరతరాల ఆశ 22 జనవరి 2024న అయోధ్యలో బాల రాముని దివ్య మందిరంగా నెరవేరింది.సంకల్పం, ధైర్యం, స్పష్టత, నిలకడ ఉంటే అసాధ్యం సుసాధ్యం అవుతుందనడానికి ఇవే నిదర్శనం. ఇది ఆయన ముఖ్యమంత్రి అయిన మొదటి నుంచే కనిపించింది. అక్టోబర్ 2001లో ఆయన బాధ్యతలు తీసుకునేనాటికి గుజరాత్ భూకంపంతో కుప్పకూలి ఉంది. కచ్ ప్రాంతాన్ని అందరూ వదిలేశారు. మొదటి పని నమ్మకాన్ని నిలపడమేనని గ్రహించి, తొలి దీపావళిని గాంధీనగర్‌లో కాకుండా కచ్ బాధిత కుటుంబాల మధ్య గడిపారు. సమస్యకు దూరంగా ఉండి నిర్వహించలేదు, సమస్య దగ్గరకే వెళ్లారు.ఫలితంగా కచ్ పర్యాటకం, పరిశ్రమ, వ్యవసాయంలో అద్భుతంగా ఎదిగింది.నీరు మరో శాశ్వత సవాలు. గుజరాత్‌లో చాలా ప్రాంతాలు తరతరాలుగా కరువును చూశాయి. 1961లో శంకుస్థాపన చేసిన సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ దశాబ్దాలుగా న్యాయ, సాంకేతిక చిక్కుల్లో ఆగిపోయింది. మోడీ ఏళ్ల తరబడి అడ్డంకులను దాటి డ్యామ్‌ను పూర్తి చేసి నర్మదా జలాలను నీటి కొరత ఉన్న ప్రాంతాలకు తీసుకెళ్లారు. పెద్ద డ్యామ్‌లే కాదు, వేలాది చెక్ డ్యాములతో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి రైతుల జీవితాల్లో మార్పు తెచ్చారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు తీసుకునేనాటికి భారత్ 'ఫ్రాజైల్ ఫైవ్' లో ఉంది, బ్యాంకులు నిరర్థక ఆస్తులతో నిండిపోయాయి. అసెట్ క్వాలిటీ రివ్యూ, బ్యాంకింగ్ సంస్కరణలు, ఐబిసి కోడ్‌తో వ్యవస్థను శుభ్రం చేసి, నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న, త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపారు. అందరూ అసాధ్యం అనుకున్న జిఎస్‌టి ఏకాభిప్రాయాన్ని రాజకీయ పెట్టుబడి పెట్టి సాధించారు. డిజిటల్ పేమెంట్స్ కూడా అంతే. టెక్నాలజీ లేక కాదు, కోట్లాది మంది రోజువారీ అలవాటును మార్చడం అసలు సవాలు. వీధి వ్యాపారి డిజిటల్‌గా ఎలా మారతాడని ఎగతాళి చేశారు. కానీ ఆ ప్రవర్తనా మార్పును సాధించి నేడు భారత్‌ను ప్రపంచంలో నంబర్ వన్ డిజిటల్ పేమెంట్స్ దేశంగా నిలిపారు. పేదరికం శాశ్వతం అనుకున్నాం. నినాదాలు వచ్చాయి కానీ పేదరికం అలాగే ఉండిపోయింది. మోడీ ఒకే పథకంతో కాకుండా, బ్యాంకు ఖాతా, డిబిటి, ఇల్లు, మరుగుదొడ్డి, విద్యుత్, ఉజ్వల గ్యాస్, ఆహార భద్రత, ఆయుష్మాన్ భారత్ బీమాతో పేదల చుట్టూ భద్రతా వలయం అల్లి, అవకాశాలు ఇచ్చి 25 కోట్ల మందిని బహుముఖ పేదరికం నుండి బయటకు తెచ్చారు.

# నకిలీ మందుల కట్టడి ఎక్కడ?

కరోనా మహమ్మారి వ్యాపించిన సమయంలో 202122 లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావంతో దాదాపు ఎనిమిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన భయంకర సంఘటన తెలిసిందే. దీనిపై ఆ కుటుంబాలు న్యాయపోరాటం సాగించాయి. అలాగే ఆస్ట్రాజెనెకా తయారు చేసిన ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్‌నుంచి తొలగించవలసి వచ్చింది. సరైన పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్ లోకి తీసుకు వచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఔషధాల నాణ్యతపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతుంటాయి. దేశంలో ప్రస్తుతం నకిలీ, నాసిరకం, కల్తీ లేదా కాలం చెల్లిన మందులకు సంబంధించిన సమస్యలు విపరీతంగా ఉంటున్నాయి. ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ (ప్రపంచ ఔషధ కేంద్రం)గా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నప్పటికీ దానికి తగిన స్థాయిలో



కఠినమైన పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, వ్యవస్థలు అమలు కావడం లేదు. ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంపై ఉన్న నిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. మందుల నాణ్యత వల్లనే రోగుల జీవితాలు ఊపిరిపోసుకుంటాయి. నకిలీ మందులతో ప్రాణాలు పోతాయి. ఇటీవల కలుషితమైన దగ్గు మందుల (కఫ్ సిరప్స్) కారణంగా దేశం లోనే కాకుండా ప్రపంచం లోని ఇతర ప్రాంతాల్లో కూడా మరణాలు సంభవించడం ఎంతో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో బెంగళూరు లోని నకిలీ మందుల రాకెట్ బయటపడడం సంచలనం కలిగించింది. కర్ణాటకలో దాదాపు 90కి పైగా ఆస్పత్రులు, క్లినిక్‌లు, మెడికల్ షాపులకు నకిలీ ప్రాణరక్షణ మందులు సరఫరా చేసిన రాకెట్ బయటపడింది. బెంగళూరు లోని ఒక ఫార్మసీతో కుమ్మక్కై ఇదంతా సాగించినట్టు అధికారులు గుర్తించగలిగారు.

గురువారం,
అక్టోబర్ 08, 2026

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# ఆ పరమేశ్వరుని ఆలయంలో పూజలు చేస్తే- శని, రాహు, కేతు దోషాలు మటుమాయం!





చిత్రాచల్ శిఖరాలపై నవగ్రహాల రూపంలో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు. శివలింగాల రూపంలో వెలసిన నవగ్రహాలు, శివుడే నవగ్రహాలుగా మారిన వైనం ఇది. తొమ్మిది శివలింగాలు తొమ్మిది రంగుల వస్త్రాలతో అలంకారించి ఉంటాడు. సాధారణంగా ఆలయాల్లోని నవగ్రహాల మండపంలో ఆయా గ్రహాలకు అధిపతులైన సూర్యుడు, చంద్రుడు, రాహువు, శని, బృహస్పతి, బుధుడు, శుక్రుడు, కుజుడు, కేతువు విగ్రహాలను దర్శించి ప్రదక్షిణ నమస్కారాలు, అభిషేకాలు చేయడం ఆనవాయితీ. కానీ అసోం రాష్ట్రంలోని గువాహటిలోని చిత్రాచల్ శిఖరాలపై వెలసి ఉన్న నవగ్రహాల మందిరంలో మాత్రం సాక్షాత్తు పరమేశ్వరుడే నవగ్రహాల రూపంలో కొలువై పూజలందుకుంటున్నాడు. దేశంలోని అత్యంత ప్రసిద్ధ నవగ్రహ ఆలయాల్లో ఈ ఆలయం కూడా ఒకటి. ఈ అరుదైన, అద్భుతమైన ఆలయ విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలయ విశిష్టత**
సాధారణంగా నవగ్రహ ఆలయాల్లో నవగ్రహాల విగ్రహాలు ఉంటాయి. కానీ ఈ నవగ్రహ ఆలయంలో మాత్రం నవగ్రహాలు విగ్రహాల రూపంలో కాకుండా, తొమ్మిది వేర్వేరు శివలింగాల రూపంలో కొలువై ఉండటం విశేషం.

**ఆలయ చరిత్ర**
పరమ శివుడు నవగ్రహాల రూపంలో కొలువై ఉన్న ఈ ఆలయం అస్సాంలోని అత్యంత పురాతన దేవాలయాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ ఆలయాన్ని మొదట ఎవరు స్థాపించారనే దానిపై కచ్చితమైన సమాచారం అందుబాటులో లేనప్పటికీ 16వ శతాబ్దంలో కోచ్ రాజులు మొదటిసారిగా ఈ ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. 1697వ సంవత్సరంలో సంభవించిన అతిపెద్ద భూకంపంలో ఈ ఆలయం తీవ్రంగా దెబ్బతింది. తదనంతర కాలంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన అహోం స్వర్గదేవ్ రాజేశ్వర సింహ అనే రాజు 1752లో ఈ ఆలయాన్ని పునర్నిర్మించి ఆలయంలో శివలింగాల రూపంలో నవగ్రహాలను ప్రతిష్టించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది.

**గ్రహ దోషాలు పోగొట్టే గ్రహ లింగాలు**
ఈ ఆలయంలో శివలింగాల రూపంలో వెలసిన నవగ్రహాలను గ్రహ లింగాలని అంటారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ తొమ్మిది లింగాలు తొమ్మిది ఖగోళ గ్రహాలకు సంకేతమని భక్తులు భావిస్తారు. ఆ గ్రహాలకు సంకేతంగా తొమ్మిది శివలింగాలకు తొమ్మిది రంగు వస్త్రాలను ఆలయ అర్చకులు అలంకరించడం విశేషం.

**నవగ్రహాల విశేషాలు**
శివలింగాల రూపంలో కొలువై ఉన్న నవగ్రహాలలో మధ్యలో ఉన్న ప్రధాన లింగం గ్రహాధిపతి సూర్య భగవానుని సూచిస్తుంది. సూర్యునికి వృత్తాకార వలయంలో ఇతర నవగ్రహాలు కొలువై ఉంటారు.
శిల్పుఖురిఈ నవగ్రహ ఆలయానికి అనుసంధానంగా, దాని దక్షిణపు లోయలో ఒక నవకుణ్య చెరువును తవ్వారు. ఈ చెరువును శిల్పుఖురి అని పిలుస్తారు. నవగ్రహ లింగాల దర్శనానికి వచ్చిన భక్తులు ఈ చెరువులో స్నానం చేసి నవగ్రహ లింగాలను దర్శనం చేసుకోవడం ఆనవాయితీ!

**ఆలయ పూజావిధానాలు**
ఆలయంలో ప్రతిరోజు నవగ్రహాలకు నిత్య పూజలు జరుగుతాయి. అలాగే ఆదివారం సూర్యునికి, సోమవారం చంద్రునికి, మంగళవారం కుజునికి, బుధవారం బుధునికి, గురువారం బృహస్పతికి, శుక్రవారం శుక్రునికి, శనివారం శని భగవానునికి ఇలా ఆయా వారాలను అనుసరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి.

**పర్వదినాలు- ప్రత్యేక పూజలు**
ఈ క్షేత్రంలో నిత్య పూజలతో పాటు ఆలయంలో జరిగే రోజువారీ నవగ్రహ పూజలతో పాటు, ప్రతి సంవత్సరం మాఘ, ఫాల్గుణ మాసాల్లో, సంక్రాంతి పర్వదినాలలో మూడు రోజుల పాటు మహా యజ్ఞం నిర్వహిస్తారు. అసోంలోని ఇతర శక్తి పీఠాలు, సిద్ధ పీఠాల మాదిరిగా ఈ ఆలయంలో యజ్ఞశాల లేదు. వివిధ గ్రహ లింగ పూజలతో పాటు, గ్రహ శాంతి హోమాలు, వివిధ రకాల నైవేద్యాలు, బలిదానాలు ఆయా సంప్రదాయాలను అనుసరించి నిర్వహిస్తుంటారు.

**గ్రహ దోష పరిహార పూజలు**
జాతకంలో నవగ్రహ దోషాలు ఉన్నవారు, శని దోషాలతో ఇబ్బంది పడేవారు, రాహు కేతు, కాలసర్ప దోష సమస్యలు ఉన్నవారు ఇక్కడ జరిగే విశేష పూజలు, గ్రహ దోష నివారణ పూజలు జరిపించుకోవడం వలన అన్ని రకాల గ్రహ దోషాల నుంచి ఉపశమనం పొందుతారని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**
దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి అసోంలోని గువాహటికి చేరుకోవడానికి రైలు, విమాన సౌకర్యాలున్నాయి. గువాహటి నగరంలోని

# చదువుతో పాటు ఆధ్యాత్మికత చింతన! - పిల్లలకు ఈ విషయాలు తప్పనిసరి నేర్పాల్సిందే!



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో, ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి లాంటి విషయాలు తెలుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో పేరెంట్స్ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నారు.ముందు మీరు తెలుసుకోండి! : కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం మామూలే! కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి వచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాలు వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారని అంటునా న్రు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుందని పేర్కొంటున్నారు. తిన్న తర్వాత నడక మంచిదట! – ఎందుకు? – నడవకపోతే ఏం జరుగుతుంది?కథలు చెప్పాలి : రామాయణం, మహాభారతం, మహాభాగవ తం మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్నచిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, జీవితంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? వివిధ సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలి వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయని సూచిస్తున్నారు.చేసి పించాలి : మనం తెలుసుకోవాలనే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. అయితే, వాటిని పాటించే విషయంలో మాత్రం చాలా మంది పాటించారు. మీరు ఈ తప్పు చేయవద్దని నిపుణులు చెబుతున్నారు. మంచి

# జుట్టుకు నూనె రాస్తున్నారా? - ఈ పొరపాట్లు చేయొద్దంటున్న నిపుణులు!



జుట్టుకు నూనె రాయడం అనేది మన సంప్రదాయ కురుల సంరక్షణలో ఒక ముఖ్యమైన భాగం. ఇది పొడిబారిన జుట్టును మృదువుగా, సిల్కీగా మార్చడమే కాకుండా, తలస్నానం చేసేటప్పుడు వెంట్రుకల మధ్య రాపిడిని తగ్గిస్తుంది. అయితే, మీరు ఏ నూనెను ఎంచుకుంటున్నారు అనే దానితో పాటు, దానిని ఎలా అప్లై చేస్తున్నారు అనేది కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. కాబట్టి, జుట్టుకు నూనె రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.
చిక్కులు తీయకుండా నూనె రాయడం : చిక్కులు ఉన్న జుట్టుకు నేరుగా నూనె రాయడం వల్ల ఎక్కువగా ఊడిపోవడం లేదా తెగిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి, కురులకు నూనె రాసుకునే ముందు జుట్టును మెల్లగా దువ్వుకుంటూ చిక్కులేకుండా చూసుకోవాలంటున్నారు. ఎప్పుడైనా జుట్టు చివరల నుంచి చిక్కులు తీయడం ప్రారంభించి, క్రమంగా పైకి వెళ్లడం మంచిదని.. అంతేకాకుండా, గట్టిగా ఉన్న చిక్కుల గుండా దువ్వెనను బలవంతంగా లాగడం వంటివి అస్సలు చేయకూడదంటున్నారు.
మాడుపై చాలా గట్టిగా రుద్దడం : తలకు ఎక్కువసేపు మసాజ్ చేయడం వల్ల నూనె మరింత బాగ పనిచేస్తుందని అనుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. మాడుపై ఎక్కువ ఒత్తిడి చేస్తే, అది కందిపోవడంతో పాటు చిన్నగీతలు పడవచ్చంటున్నారు. నూనెను నేరుగా తలపై పోయడానికి బదులుగా, వేలికొనలను ఉపయోగించి మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలని, ఆ తర్వాత వేళ్ల చివరలతో కొన్ని నిమిషాల పాటు తలపై మెల్లగా, వృత్తాకారంలో మసాజ్ చేయడం మంచిదంటున్నారు.చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? – 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!
అవసరానికి మించి ఎక్కువ నూనెను ఉపయోగించడం : జుట్టు మొత్తం నూనెతో తడిసిపోయేలా రాయడం వల్ల ఎలాంటి అదనపు ప్రయోజనాలు ఉండవంటున్నారు నిపుణులు. ఎక్కువ నూనె ఉపయోగించడం వల్ల మాడు, జుట్టు జిడ్డుగా, బరువుగా, బంకగా తయారవుతాయని, అంతేకాకుండా ఆ జిడ్డును వదిలించడానికి పదేపదే షాంపూ చేయాల్సి వస్తుందంటున్నారు. దీనివల్ల జుట్టులోని సహజసిద్ధమైన తేమ తగ్గిపోయి మాడు మరింత పొడిబారిపోతాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, జుట్టు పొడవు, మందం, పొడిదనాన్ని బట్టి తగినంత పరిమాణంలోనే నూనెను అప్లై నూనె రాసిన తర్వాత, చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా మెల్లగా అప్లై చేయాలని వివరిస్తున్నారు. అలాగే జుట్టుకు ఎక్కువగా అప్లై చేయకుండా, చివరలపై కొంచెం ఎక్కువ శ్రద్ధ పెట్టడం మంచిదని సూచిస్తున్నారు.
రాత్రంతా నూనెను అలాగే ఉంచడం : నూనె వల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు.బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయాలని అనుకుంటే, అది చాలా స్వల్పంగా, కేవలం గోరువెచ్చగా మాత్రమే ఉండేలా చూసుకోవాలంటున్నారు. బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం వల్ల స్కాల్ప్ మీది సున్నితమైన చర్మం దెబ్బతినొచ్చని చెబుతున్నారు.
జుట్టుకు నూనె రాసే సరైన పద్ధతి : ముందుగా జుట్టు చిక్కులను పూర్తిగా తొలగించుకోవాలి. ఆ తర్వాత తక్కువ పరిమాణంలో నూనెను తీసుకుని, మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలి. ఆ తర్వాత వేలికొనలతో మాడును మెల్లగా, వృత్తకారంలో మసాజ్ చేయాలి. చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా, చివరల వరకు రాయాల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు.బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో లి. ఆపై తగినంత సమయం ఉంచి, మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి.
చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కొత్త లైఫ్‌స్టైల్ ఫుడ్ 'సార్‌డో బ్రెడ్' - ఎందుకంత స్పెషల్?

ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు వేగంగా మారిపోతున్నాయి. ఆరోగ్యకరమైన జీవనశైలి కోరుకునేవారు, ఫిట్?నెస్ ప్రేమికులు ఉదయాన్నే బ్రెడ్? టోస్ట్, సాండ్?విచ్?లను అల్పాహారంగా తీసుకోవడం అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు మిల్క్, బ్రౌన్ బ్రెడ్, మల్టీ గ్రెయిన్ బ్రెడ్?లే అందరికీ తెలుసు. మైదాతో చేసిన బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది కాకపోవడంతో, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్నదే సార్?డో బ్రెడ్. సాధారణంగా బ్రెడ్?లను కృత్రిమ ఈస్ట్?ను ఉపయోగించి 2-3 గంటల వ్యవధిలో తయారుచేస్తారు. అయితే, సార్?డోను ఏళ్ల నాటి ప్రాచీన పద్ధతిలో కొన్ని రోజుల పాటు సహజసిద్ధంగా పులియబెట్టి చేయడం, ఆరోగ్య ప్రయోజనాలూ ఉండటంతో ఇప్పుడిది లైఫ్?స్టైల్ ఫుడ్?గా మారిపోయింది.
ఈ బ్రెడ్ ఇప్పుడు నయా ట్రెండ్ : గోధుమ పిండిని నీటితో కలిపి గాలిలోని సహజసిద్ధ బ్యాక్టీరియా, ఈస్ట్?తో పులిసేలా చేస్తారు. దీన్నే స్టార్టర్? అంటారు. దీనికి కొన్ని రోజుల పాటు కొత్త పిండి, ఉప్పు, నీటిని కలుపుతూ సాగే గుణం వచ్చే దాకా ఫెర్మెంటేషన్ చేస్తారు. ఆ తర్వాత కావాల్సిన ఆకారంలో మలిచి ఫ్రిజ్?లో కొన్ని గంటల పాటు పెడతారు. అనంతరం దాన్ని 230 డిగ్రీల సెల్సియస్ వద్ద ఒవెన్?లో వేడి చేస్తారు. ఈ సహజసిద్ధమైన ప్రక్రియతోనే సార్?డో బ్రెడ్?కు ప్రత్యేక రుచి, వాసన వస్తుంది. ఇది సాధారణ బ్రెడ్ కంటే ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది.
డైట్?గా : సార్?డో బ్రెడ్?కు ఆలివ్ ఆయిల్, టమోటా ముక్కలు, వెల్లుల్లి చేర్చి బ్రుషెట్టాలా, అవకాడో పేస్టు రాసి టోస్ట్?గా తింటున్నారు. అలాగే వెన్న, చీజ్, సూప్?తో సాండ్?విచ్?గానూ తీసుకుంటున్నారు. ఈ బ్రెడ్?లలో గోధుమ, మల్టీగ్రెయిన్, సీడెడ్, ఆలివ్, వాల్?నట్, క్రాన్?బెర్రీతో తయారు చేసిన రకాలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ బ్రెడ్ 400-500 గ్రాముల ధర రూ. 150-400 మధ్య ఉంటుంది.
చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? – 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!
ఆరోగ్య ప్రయోజనాలు :



సాధారణ బ్రెడ్?తో పోలిస్తే అది సులభంగా జీర్ణం అవుతుంది.
సహజసిద్ధంగా ఎక్కువ రోజులు పిండిని పులియబెట్టడంతో గ్లూటెన్ గుణాలు విచ్ఛిన్నమవుతాయి. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (+×) చాలా తక్కువ.
ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కాబట్టి, మధుమేహం ఉన్నవారికి సార్?డో మంచి ఎంపిక.
దీన్ని పులియబెట్టే ప్రక్రియలో పిండిలోని ఫైటిక్ యాసిడ్ నశిస్తుంది. దీనివల్ల శరీరం జింక్, మెగ్నీషియం, ఐరన్ లాంటి ఖనిజాలను సులభంగా గ్రహిస్తుంది.
ఈ బ్రెడ్?లోని మంచి బ్యాక్టీరియా జీర్ణాశయం, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.కొత్త పిండి, ఉప్పు, నీటిని కలుపుతూ సాగే గుణం వచ్చే దాకా ఫెర్మెంటేషన్ చేస్తారు. ఆ తర్వాత కావాల్సిన ఆకారంలో మలిచి ఫ్రిజ్?లో కొన్ని గంటల పాటు పెడతారు. అనంతరం దాన్ని 230 డిగ్రీల సెల్సియస్ వద్ద ఒవెన్?లో వేడి చేస్తారు. ఈ సహజసిద్ధమైన ప్రక్రియతోనే సార్?డో బ్రెడ్?కు ప్రత్యేక రుచి, వాసన వస్తుంది. ఇది సాధారణ బ్రెడ్ కంటే ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది.
డైట్?గా : సార్?డో బ్రెడ్?కు ఆలివ్ ఆయిల్, టమోటా ముక్కలు, వెల్లుల్లి చేర్చి బ్రుషెట్టాలా, అవకాడో పేస్టు రాసి టోస్ట్?గా తింటున్నారు. అలాగే వెన్న, చీజ్, సూప్?తో సాండ్?విచ్?గానూ తీసుకుంటున్నారు. ఈ బ్రెడ్?లలో గోధుమ, మల్టీగ్రెయిన్, సీడెడ్, ఆలివ్, వాల్?నట్, క్రాన్?బెర్రీతో తయారు చేసిన రకాలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ బ్రెడ్ 400-500 గ్రాముల ధర రూ. 150-400 మధ్య ఉంటుంది.
చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? – 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!
ఆరోగ్య ప్రయోజనాలు :
చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## శ్రేయస్ అయ్యర్ దూకుడు.. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి



భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఐసీసీ తాజా టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం సాధించిన అయ్యర్ ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.ఇది అయ్యర్ అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్. తాజా జాబితాలో భారత ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. ఇషాన్ కిషన్ 1వ స్థానంలో, అభిషేక్ శర్మ 2వ స్థానంలో, శ్రేయస్ అయ్యర్ 7వ స్థానంలో, తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచారు. దీంతో టాప్-10లో భారత్‌కు చెందిన నలుగురు బ్యాటర్లు ఉన్నారు.

# తొలి టీ20లో మా తప్పిదాలే ఓటమికి కారణం

### వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ వ్యాఖ్యలు

భారత్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో తమ జట్టు చేసిన తప్పిదాలే ఓటమికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ పేర్కొన్నాడు. కీలక సమయాల్లో బ్యాటింగ్, బౌలింగ్‌లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకోలేకపోయామని తెలిపాడు. భారత్ వంటి పటిష్టమైన జట్టుపై ఆడుతున్నప్పుడు ప్రతి విభాగంలోనూ మరింత అప్రమత్తంగా, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉందని అభిప్రాయపడ్డాడు.తొలి టీ20లో వెస్టిండీస్ బ్యాటింగ్ సమయంలో మంచి ఆరంభం లభించినప్పటికీ దానిని భారీ స్కోరుగా మలచడంలో విఫలమైంది. మధ్య ఓవర్లలో వికెట్లు కోల్పోవడం, భాగస్వామ్యాలను ఎక్కువసేపు కొనసాగించలేకపోవడం జట్టు స్కోరుపై ప్రభావం చూపింది. చివర్లో కూడా ఆశించిన స్థాయిలో పరుగులు రాబట్టలేకపోవడంతో భారత్‌కు




అందుబాటులో ఉండే లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగామని షై హోప్ పేర్కొన్నాడు.భారత జట్టు లక్ష్య ఛేదనలో మాత్రం ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ముఖ్యంగా శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో వెస్టిండీస్ బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. కీలక సమయంలో శతకం సాధించి భారత విజయాన్ని సులభతరం చేశాడు. దీంతో వెస్టిండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని భారత్ తక్కువ ఓవర్లలోనే ఛేదించి ఘన విజయం సాధించింది.తమ జట్టు ఆటతీరుపై సమీక్ష చేసుకుంటామని షై హోప్ తెలిపాడు. ముఖ్యంగా కీలక దశల్లో తీసుకున్న నిర్ణయాలు, ఫీల్డింగ్‌లో జరిగిన పొరపాట్లు, బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ తప్పడం వంటి అంశాలను సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. తదుపరి మ్యాచ్‌లో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చి సిరీస్‌లో పుంజుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు.భారత్‌తో ఆడే ప్రతి మ్యాచ్ తమకు ఒక మంచి పరీక్షలాంటిదేనని, ఇలాంటి బలమైన ప్రత్యర్థిపై చిన్న తప్పిదాలు కూడా మ్యాచ్ ఫలితాన్ని మార్చగలవని షై హోప్ పేర్కొన్నాడు. తొలి మ్యాచ్‌లో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుని తదుపరి మ్యాచ్‌లో సమష్టిగా రాణించేందుకు ప్రయత్నిస్తామని తెలిపాడు.

## ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమానికి వెళ్లేందుకు

# కోహ్లీకి రూ.5 కోట్లు ఇచ్చారా?

### ఆరోపణలను ఖండించిన విరాట్ కోహ్లీ ప్రతినిధి.. అవన్నీ నిరాధారమని స్పష్టం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీకి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన రూ.5 కోట్ల వ్యవహారంపై ఆయన ప్రతినిధి స్పష్టత ఇచ్చారు. బృందావనంలోని ఆధ్యాత్మిక గురువు ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించేందుకు కోహ్లీకి రూ.5 కోట్లు చెల్లించారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, వాస్తవాలకు విరుద్ధమైనవని స్పష్టం చేశారు.శ్రీకృష్ణ జన్మభూమి సంఘర్ష్ న్యాస్ అధ్యక్షుడు దినేశ్ శర్మ, ఫలహారీ మహారాజ్‌గా ప్రసిద్ధి చెందిన వ్యక్తి ఈ ఆరోపణలు చేసినట్లు సమాచారం. 2023లో కోహ్లీ తొలిసారి ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించేలా చేయడానికి రాజస్థాన్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ, రియల్ ఎస్టేట్ వర్గాలు రూ.5 కోట్లు ఖర్చు చేశాయని ఆయన ఆరోపించారు. ఆశ్రమానికి, ప్రేమానంద్ మహారాజ్‌కు మరింత ప్రచారం కల్పించడంలో భాగంగానే ఈ మొత్తం ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలకు మద్దతుగా ఇప్పటివరకు ఎలాంటి ధృవీకరించబడిన చెల్లింపు రికార్డు, ఒప్పందం లేదా ఇతర ఆధారాలు బహిర్గతం కాలేదు.ఈ నేపథ్యంలో




కోహ్లీ ప్రతినిధి స్పందిస్తూ.. విరాట్ కోహ్లీ ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని డబ్బుల కోసం సందర్శించలేదని స్పష్టం చేశారు.

ఆయనకు మహారాజ్‌పై ఉన్న విశ్వాసం, గౌరవం కారణంగానే ఆశ్రమానికి వెళ్తారని తెలిపారు. కోహ్లీ ఆశ్రమం నుంచి గానీ, ప్రేమానంద్ మహారాజ్ నుంచి గానీ ఎలాంటి డబ్బు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలను ప్రచురించే ముందు మీడియా సంస్థలు వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు.విరాట్ కోహ్లీ, ఆయన భార్య అనుష్క శర్మ గత కొన్నేళ్లుగా ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించారు. 2023 జనవరి 4న వారి తొలి ప్రముఖ సందర్శన జరిగినట్లు సమాచారం. ఆ తర్వాత కూడా పలుమార్లు ఆశ్రమానికి వెళ్లారు. దీంతో కోహ్లీకి ప్రేమానంద్ మహారాజ్‌తో ఉన్న అనుబంధం కొత్తది కాదని తెలుస్తోంది.ప్రస్తుతం రూ.5 కోట్ల చెల్లింపు ఆరోపణపై ఎలాంటి ధృవీకరించబడిన ఆధారాలు బయటకు రాకపోవడంతో, దానిని వాస్తవంగా కాకుండా ఆరోపణగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. కోహ్లీ ప్రతినిధి చేసిన ఖండనతో ఈ వ్యవహారంపై ఆయన వైఖరి స్పష్టమైంది.



## మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు భావోద్వేగ వీడ్కోలు

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ తన 21 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు. బ్యూనస్ ఎయిర్స్‌లోని ఎస్టాడియో మాన్యుమెంటల్‌లో బెనిన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో అర్జెంటీనా 30తో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మెస్సీ పెనాల్టీ ద్వారా ఒక గోల్ చేయడంతో పాటు మరో రెండు గోల్స్‌కు అసిస్టులు అందించాడు.85 వేల మందికి పైగా అభిమానుల సమక్షంలో జరిగిన ఈ మ్యాచ్ మెస్సీకి అర్జెంటీనా జెర్సీలో 208వ మ్యాచ్‌గా నిలిచింది. అంతర్జాతీయ కెరీర్‌లో అతని గోల్స్ సంఖ్య 126కు చేరింది. అర్జెంటీనాకు 2022 ప్రపంచకప్‌తో పాటు రెండు కోపా అమెరికా టైటిళ్లు అందించడంలో మెస్సీ కీలక పాత్ర పోషించాడు.మ్యాచ్ అనంతరం అభిమానులను ఉద్దేశించి మెస్సీ భావోద్వేగానికి గురయ్యాడు. అర్జెంటీనా జాతీయ జట్టు తరఫున ఆడటం తన జీవితంలో ఎంతో గర్వకారణమని పేర్కొన్నాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికినప్పటికీ క్లబ్ ఫుట్‌బాల్‌లో మాత్రం కొనసాగనున్నాడు.

## యూత్ టెస్టులో తన్మయ్ బలోడా ప్రపంచ రికార్డు




**అహ్మదాబాద్:** భారత్ అండర్-19 జట్టు ఆస్ట్రేలియాపై రెండో యూత్ టెస్టులో 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 20తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయానికి భారత యువ స్పిన్నర్ తన్మయ్ బలోడా ప్రధాన కారణంగా నిలిచాడు.తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన బలోడా.. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఎనిమిది వికెట్లు తీసి ఆస్ట్రేలియా బ్యాటింగ్ వెన్నువిరిచాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 73 పరుగులు మాత్రమే ఇచ్చి 14 వికెట్లు పడగొట్టి యూత్ టెస్టు చరిత్రలో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు.ఇంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ మాజీ స్టార్ టిమ్ సౌథీ పేరిట ఉండేది. 2007లో భారత్ అండర్-19పై సౌథీ 92 పరుగులిచ్చి 12 వికెట్లు తీసుకున్నాడు. తాజాగా బలోడా 14 వికెట్లతో ఆ రికార్డును బద్దలు కొట్టాడు.మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 174 పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 151 పరుగులకు ఆలౌటైంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 315 పరుగులు చేయడంతో 141 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం 11 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వికెట్ నష్టపోకుండా ఛేదించి 10 వికెట్ల విజయాన్ని అందుకుంది.

# అగార్కర్‌కు గంభీర్ భావోద్వేగ వీడ్కోలు

### భారత క్రికెట్‌లో కీలక విజయాల వెనుక అగార్కర్ పాత్రను గుర్తుచేసుకున్న టీమిండియా కోచ్

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియడంతో టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆయనకు భావోద్వేగ వీడ్కోలు పలికాడు. అగార్కర్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నాడు. జట్టు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసిన అగార్కర్.. కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని గంభీర్ ప్రశంసించాడు.అజిత్ అగార్కర్ చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు పలు కీలక విజయాలను అందుకుంది. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో భారత్ సాధించిన విజయాల్లో సెలక్షన్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు ఎంతో కీలకంగా నిలిచాయి. ఆటగాళ్ల ఎంపిక, జట్టు కూర్పు, యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో అగార్కర్ కీలకంగా వ్యవహరించారని గంభీర్ పేర్కొన్నాడు.అగార్కర్ నిర్ణయాలు తీసుకునే విషయంలో ఎంతో స్పష్టతతో ఉండేవాడని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే జట్టు విజయానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవాడని గంభీర్ కొనియాడాడు.




సెలక్షన్ సమయంలో సహజంగానే విమర్శలు, ప్రశ్నలు ఎదురైనా వాటిని పట్టించుకోకుండా జట్టు అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించాడు. అగార్కర్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో గౌరవంగా, ప్రత్యేకమైన అనుభవంగా నిలిచిందని గంభీర్ చెప్పాడు.

**మూడు ఐసీసీ ట్రోఫీల్లో కీలక పాత్ర**

అగార్కర్ చీఫ్ సెలక్టర్‌గా ఉన్న సమయంలో భారత జట్టు మూడు ప్రధాన ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలిచింది. 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్ విజయాల్లో జట్టు ఎంపిక ప్రక్రియ ఎంతో కీలకంగా నిలిచింది. ఈ విజయాలు భారత క్రికెట్‌లో అగార్కర్ పదవీకాలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.గంభీర్ తన సందేశంలో అగార్కర్ సేవలను ప్రత్యేకంగా గుర్తుచేస్తూ.. భారత క్రికెట్ చరిత్రలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నాడు. భవిష్యత్తులో అగార్కర్‌కు మరిన్ని విజయాలు, మంచి అవకాశాలు రావాలని ఆకాంక్షించాడు. ఆయనతో కలిసి పనిచేసిన కాలాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని గంభీర్ భావోద్వేగంగా స్పందించాడు.

**"చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది"**

అగార్కర్‌కు వీడ్కోలు చెబుతూ గంభీర్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. "చరిత్ర మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. భవిష్యత్తులో మీకు మరింత మంచి జరగాలని కోరుకుంటున్నాను" అంటూ గంభీర్ తన సందేశాన్ని ముగించాడు.2023 జూలైలో భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అజిత్ అగార్కర్.. దాదాపు మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగాడు. ఈ కాలంలో భారత జట్టు సాధించిన అంతర్జాతీయ విజయాలు ఆయన పదవీకాలానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి. తాజాగా ఆయన పదవీ కాలం ముగియడంతో గంభీర్ చేసిన భావోద్వేగ వీడ్కోలు సందేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# మైసూరులో కీలక షెడ్యూల్..

## 'దాదా' షూటింగ్‌లో తిరిగి అడుగుపెట్టిన బాలయ్య



నటసింహం నందమూరి బాలకృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన, దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా' షూటింగ్‌లో పాల్గొన్నారు. కర్ణాటకలోని మైసూరులో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విరామం తీసుకున్న బాలకృష్ణ, ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో తిరిగి చిత్రీకరణలో చేరారు. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం.. మైసూరులో జరుగుతున్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైంది. ఇందులో ప్రధానంగా టాకీ పార్ట్‌తో పాటు బాలకృష్ణ, ఇతర ముఖ్య నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా నిర్మాణంలో ఒక ముఖ్యమైన దశ పూర్తవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. బాలకృష్ణ పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావడంతో చిత్ర యూనిట్‌లో కొత్త జోష్ నెలకొంది. గతంలో కాకినాడలో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ కండరానికి స్వల్ప గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఒక చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారు.

ఆ సమయంలో నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సెట్స్‌కు తిరిగి వస్తారని అభిమానులకు భరోసా ఇచ్చింది. చెప్పినట్టుగానే, ఆయన ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో షూటింగ్‌లో చేరారు.

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'దాదా'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు.

బాలకృష్ణను పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపిస్తూ, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా పదునైన సంభాషణలు రాస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# 'హనుమాన్ అంశ్' తెలుగులోను సంచలనం సృష్టించేనా?



ఈ మధ్య కాలంలో చాలా మంది మాట్లాడుకున్న సినిమానే ' హనుమాన్ అంశ్'. ఎక్కడ చూసినా ఈ సినిమాను గురించిన చర్చలే నడిచాయనడంలో ఎలాంటి సందేహం లేదు. హిందీలో ఈ సినిమాను కేవలం 2 కోట్ల రూపాయలతో నిర్మించారు. దర్శకుడు విశాల్ చతుర్వేది కూడా ఒక నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా 400 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టడం విశేషం. ఇటీవల కాలంలో ఇంత తక్కువ బడ్జెట్ లో నిర్మాణం జరుపుకుని ఈ స్థాయి వసూళ్లను రాబట్టిన సినిమా ఇదేనని చెప్పుకోవచ్చు.

ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవిత చరిత్రనే 'హనుమాన్ అంశ్' పేరుతో తెరకెక్కించారు. ఉత్తర ప్రదేశ్ కి చెందిన నీమ్ కరోలీబాబా, చాలా చిన్న వయసులోనే అనేక అద్భుతాలు చేశారు. ఆయన హనుమను ఎక్కువగా ఆరాధించేవారు. ఆయనను అంతా హనుమంతుడి అంశావతారంగానే భావించేవారు. సత్యం .. ధర్మం .. ప్రేమ అనే మూడు విషయాలను గురించి ఆయన ఎక్కువగా ప్రస్తావించేవారు. అలాంటి నీమ్ కరోలీ బాబా గురించి తెరకెక్కించిన ఈ సినిమా, విడుదలైన అన్ని ప్రాంతాలలో వసూళ్ల వర్షాన్ని కురిపించింది. ఈ సినిమాను ఈ నెల 9వ తేదీన తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. దక్షిణాదిన నీమ్ కరోలి బాబా గురించి తెలిసినవారి సంఖ్య తక్కువే. ఈ సినిమా తరువాతనే ఆయన గురించి ఎక్కువమంది సెర్చ్ చేశారని చెప్పాలి. మరి ఈ సినిమా దక్షిణాదిన ఏ స్థాయి రెస్పాన్స్ ను రాబడుతుందనేది చూడాలి.

# సమంత ఎలిగెంట్ లుక్.. బ్లాక్ కేప్‌లో గ్లామర్ ట్రీట్!



:
టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న గ్లామర్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. టెక్స్చర్డ్ బ్యాక్‌డ్రాప్ ముందు డ్రామాటిక్ బ్లాక్ కేప్–స్టైల్ టాప్, షిమ్మరింగ్ సీక్వెన్స్ స్కర్ట్‌లో ఆమె కనిపిస్తున్న తీరు అందరినీ కట్టిపడేస్తోంది. గర్భవతిగా ఉన్న ఈ సమయంలో తన బేబీ బంప్‌ను ఎంతో అందంగా ఫ్లాంట్స్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై–నెక్ బ్లౌజ్‌తో అదరగొట్టింది. ఫ్లోర్–లెంగ్త్ కేప్ స్లీవ్స్ ఆమె లుక్‌కు రాయల్ టచ్ తీసుకొచ్చాయి. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్వెన్స్ ఎంబెలిష్‌మెంట్‌తో ఉన్న హై–వైస్టెడ్ స్కర్ట్‌లో ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. ఇక అమృత సింగ్, పూజా కరణ్ స్టైలింగ్‌తో ఈ లుక్ మరింత హైలైట్ అయింది. అ ఈ ట్రెండీ లుక్‌ను మరింత హైలైట్ చేయడానికి సమంత ప్రత్యేకమైన యాక్సెసరీస్ ధరించింది. అభిలాషా బ్రాండ్‌కు చెందిన ఇయర్ రింగ్స్, నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ రింగ్స్, రివర్ స్టోర్ ఫుట్‌వేర్ జతచేసింది. ఇక టీజ్ మేకప్, ఆరతి షణ్ముగం హెయిర్ స్టైలింగ్ ఆమె అందాన్ని మరింత పెంచాయి. 'మా ఇంటి బంగారం' బ్లాక్‌బస్టర్ విజయం: సినిమాల పరంగా సమంత ఇటీవల తన స్వంత నిర్మాణంలో వచ్చిన 'మా ఇంటి బంగారం' చిత్రంతో భారీ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. ఏకంగా 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ లేడీ–ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామాతో నటిగా, నిర్మాతగా తన సత్తా చాటింది. ఇక ప్రస్తుతం సోనీ విజా వేదికగా వస్తున్న 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' షోకి హోస్ట్‌గా వ్యవహరిస్తూనే, నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'రక్త బ్రహ్మాండ్' షూటింగ్‌లోనూ పాల్గొంటోంది. వ్యక్తిగత జీవితం మరియు కొత్త ప్రయాణం: దర్శకుడు రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడిన సమంత, గత ఏడాది కోయంబత్తూరులోని ఈషా యోగా కేంద్రంలో యోగిక్ పద్ధతిలో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్టుల ద్వారా వీరిద్దరి ప్రయాణం సాగింది. ఇక తల్లిగా కొత్త బాధ్యతలను స్వీకరిస్తూనే, అటు ప్రొఫెషనల్ లైఫ్‌ను అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తున్న సమంత, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలతో మరింత గొప్ప స్థాయికి ఎదగాలని అభిమానులు మనసారా



# ఆ ఇమేజ్‌ను మోయడం ఒక భారం..

## అలాంటి హీరోలను చూస్తే జాలేస్తుంది: నాని



'ది ప్యారడైజ్' వంటి భారీ యాక్షన్ చిత్రంతో విజయం అందుకున్నప్పటికీ, తనకు 'మాస్ హీరో' ట్యాగ్ పై ఆసక్తి లేదని నేచురల్ స్టార్ నాని స్పష్టం చేశారు. ఆ ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం శ్రమించే నటులను చూస్తే తనకు జాలేస్తుందని ఆయన అన్నారు. 'హాలీవుడ్ రిపోర్టర్' ఇండియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నాని ఈ వ్యాఖ్యలు చేశారు. "నా సినిమాల ఎంపికను చూస్తేనే ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది కదా? 'దసరా' తర్వాత నేను 'హాయ్ నాన్న' లాంటి ఫీల్ గుడ్ సినిమా చేశాను. ఇప్పుడు 'బ్లడీ రోమియో' తర్వాత కూడా ఒక సున్నితమైన ప్రేమకథను చేస్తున్నాను. నా ఎంపికలు ఎప్పుడూ మాస్ ఇమేజ్ కోసం ఉన్నట్లు సూచించలేదు" అని నాని వివరించారు. మాస్ హీరో ఇమేజ్ వల్ల విపరీతమైన ఒత్తిడి ఉంటుందని నాని అభిప్రాయపడ్డారు. "ఆ ఇమేజ్ కోరుకునే వారు నిరంతరం భారీ చిత్రాలు చేయాల్సి ఉంటుంది. మనసుకు నచ్చిన కథలను ఎంచుకునే స్వేచ్ఛ ఉండదు. ఎన్నో లెక్కలు వేసుకోవాలి. అలాంటి భారాన్ని నేను మోయాలనుకోవడం లేదు" అని ఆయన అన్నారు. అయితే, ఒక నటుడిగా 'ది ప్యారడైజ్' కంటే పెద్ద, భారీ చిత్రాలు చేసే అవకాశం ఉందని, కానీ ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా విభిన్నమైన సినిమాలు చేస్తూనే ఉంటానని ఆయన తేల్చిచెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 18 ఏళ్లుగా తాను ఉన్న స్థానం పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నానని, ఇంతకంటే పెద్ద స్టార్ అవ్వాలనే ఆశ తనకు లేదని నాని పేర్కొన్నారు. ఓపెనింగ్స్, ఇమేజ్ కంటే మంచి చిత్రాలకే తాను ఎక్కువ విలువిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అనుపమ పరమేశ్వరన్ 'క్రేజీ కల్యాణం'.. రిలీజ్ డేట్ మారింది!



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త తెలుగు చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ విడుదల తేదీ మారింది. తొలుత అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా.. ఇప్పుడు అక్టోబర్ 16న థియేటర్లలోకి రానుంది. విడుదల తేదీ మారిన విషయాన్ని అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "క్రేజీ కల్యాణం ముహూర్తం ఫిక్స్.. అక్టోబర్ 16న మీ అభిమాన థియేటర్లలో" అంటూ ఆమె పోస్ట్ చేసింది. ఇటీవల విడుదలైన సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. కీర్తి పాత్రలో అనుపమ కనిపించనుంది. ఆమె తండ్రిగా సీనియర్ నటుడు నరేశ్ నటించాడు. కూతురి పెళ్లిని ఘనంగా చేయాలని కోరుకునే తండ్రి పాత్రలో అతను కనిపిస్తాడు. కీర్తికి మంచి సంబంధం చూడటంలో భాగంగా తండ్రి పడే తాపత్రయం.. కుటుంబంలో చోటుచేసుకునే సరదా గొడవలు టీజర్‌లో నవ్వులు పూయించాయి. అయితే కీర్తి మాత్రం తనకు నచ్చినట్టే జీవించాలని భావిస్తుంది. ఆమె మొండితనం కూడా కథలో కీలకంగా కనిపిస్తోంది. అనుపమతో పాటు అఖిల్ రాజ్ ఉద్దేమారి, నరేశ్, తరుణ్ భాస్కర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో బద్రప్ప గాజుల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నాడు. శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టాడు. శ్రవణ్ కటికనేని ఎడిటర్‌గా పనిచేశాడు. సినిమా కథను బద్రప్ప గాజులే రాశాడు.

# మరోసారి తల్లిదండ్రులు కాబోతున్న కియారా, సిద్ధార్థ్..

హీరోయిన్ కియారా అడ్వాణీ, హీరో సిద్ధార్థ్ మల్హోత్ర మరోసారి తల్లిదండ్రులు కానున్నారు. ఈ శుభవార్తని వీరు సోషల్‌మీడియా వేదికగా పంచుకున్నారు. 'మా హృదయాలు ప్రేమతో నిండిపోయాయి' అంటూ ఈ వార్తను షేర్ చేశారు. దీంతో అభిమానులు, సెలబ్రిటీలు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గతేడాది జూలై 16న వీరికి పాప పుట్టింది. 2021లో విడుదలైన 'షేర్షా' సినిమాలో సిద్ధార్థ్, కియారా నటించారు. ఆ సినిమా షూటింగ్‌లోనే వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టింది. 'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమకథని పంచుకుంది. 2023 ఫిబ్రవరి 7న రాజస్థాన్‌లో వీరి వివాహం జరిగింది



